# పంచదశవర్ష ప్రణాళిక

[ బొంబాయి ప్లాను ]

రచయితలు

సర్ పురుషోత్తమదాస్ ఠాకూర్ దాస్
జె. ఆర్. డి. టాటా
జి. డి. బిర్లా
సర్ అర్దేశిర్ దలాల్
సర్ శ్రీరామ్
కస్తూరిభాయి లాల్ భాయి
ఎ. డి. ష్రాఫ్
జాన్ మత్తయి

అనువాదం

మైనేని రామకోటయ్య, బి. ఏ.

దేశికవితా మండలి
ఘంటశాల :: కృష్ణాజిల్లా

జేకే ప్రచురణ 10 ♦ ప్రథమ ముద్రణ

సంపాదకులు

బొందలపాటి శివరామకృష్ణ
శకుంతలాదేవి

ముప్పాళ్ల

# ముందుమాట

భారతదేశార్థికాభివృద్ధికై బొంబాయిలోని కోటీశ్వరులూ, అర్థశాస్త్రజ్ఞులు కొందరు కలిసి ఈ ప్రణాళికను ప్రచురించారు. పదిహేను సంవత్సరాలలో అమలులోనికి రావాల్సిన కార్యక్రమాన్ని వారు యీ చిన్న ప్రణాళికలో సూచించారు. ఏ దేశమైనా సర్వతోముఖముగ అభివృద్ధిని పొందాలంటే ఆ దేశవాసుల భౌతికస్థితి బాగుపడాలి. భౌతికాభివృద్ధి ఆర్థికాభివృద్ధి మీద ఆధారపడియున్నది. దేశముయొక్క నైసర్గిక సంపదలు పూర్తిగా ఉపయోగించు కోబడినప్పుడే ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. ప్రకృతి సిద్ధమై నిసర్గమైన సమస్త వస్తుజాలము మానవోపయోగం కోసం ఉపయోగపడాలి. మానవుడు సృష్టికి ప్రభువు. అతని భోగముకొరకే ఈ ప్రకృతి నిలచి యున్నది. అతని ఆనందసాధనముకొరకే యీ సృష్టి యేర్పడియున్నది. అతడు భోక్త. ప్రకృతి భోగవస్తువు.

ఏ దేశస్థులు తమ ధిషణాసామర్థ్యంతో ప్రకృతి పంచియిచ్చేడి ఆనందసీధువును గ్రోలుతారో వారే ధన్యులు! విజ్ఞానశాస్త్ర సహాయముతో యూరపు దేశీయులు గత మూడు శతాబ్దములనుండి ప్రకృతినెల్లగాలించి దాని గర్భంలో నిహితమైయున్న జీవనదుగ్ధాన్ని పిండి సుఖమయ జీవితాన్ని గడుపుతూ తోటిమానవులపై అధికారాన్ని చెలాయిస్తున్నారు. ఇక మన దేశమో... పురాతన సాంప్రదాయాలనే అంటిపెట్టుకొని అభివృద్ధిని పొందనేరక "శోషిత మగు అస్థిపంజరము జీవ లవంబున యూగులాడగా" కృశించి పోవుచున్నది. ఆంగ్ల పరిపాలనలో మనకు పాశ్చాత్య విజ్ఞానం అలతి యలతిగా అలవడినది. మన విద్యాధికులు కూడా ఈ దేశాన్ని ఇతర దేశములతోపాటు ఉచ్చస్థితికి తీసుకురావాలని బంగారు కలలు కంటున్నారు. ఈ చిన్న ప్రణాళిక అట్టి స్వప్నముల ఫలితమే.

అయిదు సంవత్సరాల కొక నిర్ణీతమగు కార్యక్రమాన్ని అమలు జరుపుతూ మొత్తం పదిహేను సంవత్సరాలలో మన దేశ సమగ్రాభివృద్ధికై ఈ పథకము వేయబడినది. ప్రతి మనిషికి కావలసిన తిండి, బట్టలు, ఇళ్లు, ఆరోగ్యం, విద్య మొదలైన జీవితావసరములను సమకూర్చుటకై యీ ప్రణాళికలో చాలవిషయములు చర్చించబడియున్నవి. గ్రంథకర్తలు గొప్ప

కను తయారుచేయవచ్చును. ఏ పరిశ్రమకైనా ఆమలులోనికి రావాలంటే మన దేశానికి యీ దాస్యం పోవాలి. అది చాల ముఖ్యమైన విషయం.

ఈ పుస్తికనెల్లరూ పఠించాలి. ఇది చాల ముఖ్యమైన గ్రంథం. మూలమందలి భాష బహుసంక్షిప్తముగను, సాంకేతికముగను ఉండుటచే అనువాద కార్యం కష్టతరమనిపించింది. అనువాదంలోని లోపాలు పాఠకలోకం క్షమిస్తుందని భావిస్తున్నాం.

—అ ను వా ద కు డు

---

# వి ష య సూ చి క


| | | |
|---|---|---|
| I | ప్రవేశిక | 5 |
| II | కనీస జీవన ప్రమాణావసరాలు | 11 |
| III | ఆర్థిక ప్రణాళిక వివరణ | 25 |
| IV | పెట్టుబడి ధనం వచ్చే మార్గాలు | 53 |
| V | అభివృద్ధి దశలు | 59 |

# ప్రవేశిక

**విజ్ఞప్తియొక్క ఉద్దేశం**

ఈ విజ్ఞప్తి భారతదేశ ఆర్థికాభివృద్ధికి ఒక ప్లానును సంగ్రహంగా ప్రదర్శిస్తుంది. ఇందులో చూపించబడిన ప్లాను సమగ్రమైనదీ కాదు. భారత దేశానికి ఒక నిర్దిష్టమైన ఆర్థికవిధాన ముసాయిదాని భావించే, నేషనల్ ప్లానింగు కమిటీయొక్క ప్లానంత సంపూర్ణమైనదీ కాదు. భారతదేశ ఆర్థిక విధానాన్ని నిర్ణయించడంలో మన మనస్సుల్లో వుంచుకోవలసిన ఆదర్శాన్ని ప్రజానీకం చర్చించేలాగున ప్రకటించడమే మా ఆశయం. ఏ పద్ధతిమీద అభివృద్ధి జరగాలి? ఈ ప్లానువల్ల దేశముయొక్క నైసర్గిక పరిస్థితులను ఎలా ఉపయోగించుకోవాలి? అనే విషయం కూడా పాఠకులయెదుట పెట్టడం మా ఆశయం. ఈ ప్లానును అమలులో పెట్టడానికి కావలసిన నిర్మాణాలు, పద్ధతులు, ఫైనాన్సుకి మొదలైన ప్రధాన విషయాలు కూడా ఇందులో మేము తడవలేదు. జీవనప్రమాణం హెచ్చించటానికి నిర్ణయించబడే ఎస్కీముకైనా ప్రధానమైన వస్తువుల పంపకం సమస్యగానీ, ఆర్థిక జీవనంమీద ప్రభుత్వం ఎంత అధికారాన్ని వహించాలనే విషయంగానీ మేము ఇందులో చర్చించలేదు. ఈ విషయముల ప్రాధాన్యం మాకు బాగా తెలుసు. వాటినిగురించి మేము ప్రస్తుతం పరిశీలిస్తున్నాం. మా పరిశీలనా ఫలితాల్ని ఒక ప్రత్యేక నివేదికలో త్వరలోనే ప్రచురిస్తాం. యుద్ధానంతర భారతదేశ ఆర్థికాభివృద్ధికి సంబంధించిన సమస్యలలో చాలామందికి అభిరుచి వుండటంచేత వాటికి

సంబంధించిన ప్రధాన సిద్ధాంతాలను గూర్చిన మా అభిప్రాయాన్ని ముందుగా ప్రకటించుటయే వాంఛనీయమని మేము భావించాం. ఈ ప్లానుయొక్క మిగతా భాగాల్ని మేము పరిశీలించడం ప్రారంభించేలోపున మా సూచనలను గూర్చిన విమర్శ, చర్చ జరగడాన్ని ఉద్దేశించే మేమీపనిచేశాం.

**ఇందుకోసం కావలసిన రాజకీయాధికారం**

2. యుద్ధానంతరం శీఘ్రంగా ఆర్థిక విషయాల్లో పూర్తిస్వాతంత్ర్యమున్న జాతీయ ప్రభుత్వమొకటి కేంద్రంలో అమలులోకి రావాలని మేమీ విధానం నిర్ణయించటంలో భావించాం. సార్థకమైన ఆర్థిక విధానం అమలులోనికి రావాలంటే భారతదేశంయొక్క ఆర్థిక ఐక్యత పోషింపబడాలని మా అభిప్రాయం. అందుకని భారతదేశ భవిష్యత్ రాజ్యాంగం సమాఖ్యగావుండి ఆర్థికవిషయాలవిూద కేంద్ర ప్రభుత్వంయొక్క అధికారపరిమితి దేశమంతటికీ వర్తించేదిగా వుండాలని మేము భావిస్తున్నాం. ఈ సమాఖ్య నిర్మాణంలో ప్రాంతీయ-రాష్ట్ర-సంస్థానప సమ్మేళనమన్నా ఒకదానొకటి కలిపే గొలుసు వలె వుండటం అసంభవమని మేము చెప్పటంలేదు. ఆర్థికాభివృద్ధికి సంబంధించిన ముఖ్యవిషయాలలో కేంద్రప్రభుత్వాధికారం కుంటుపడని పద్ధతిగా వుండేటట్లయితే అట్టి ప్రాంతీయ సమ్మేళన మనదేశ ఆర్థికైక్యతను చెడగొట్టదు. ప్రజాసామాన్యము యొక్క చేయూతను గలిగి అవసరమైన అధికారాన్ని కలిగిన ఒక కేంద్ర ప్రభుత్వం లేనిదే మేము సూచించిన అభివృద్ధి జరుగదు. గనుక మేమీసమస్యకు అతి ప్రాముఖ్యత నిస్తున్నాం.

3. కేంద్రప్రభుత్వాధికారంకింద ఒక జాతీయ విధాన నిర్ణయ సంఘముండాలి దానిలో అన్నివర్గములవారికీ ప్రాతినిధ్యముండాలి. ప్లానునిచ్చే బాధ్యత దానివశం చేయబడాలి. ఈ ప్లానును అమలు జరపడానికి కేంద్రప్రభుత్వాధికారం క్రింద వుండే జాతీయ విధాననిర్ణయ సంఘంతోపాటు ప్రసన్నత ఆర్థిక సలహా సంఘమొకటి వుండాలి. ఈ రెండు సంఘములు విధిలూ రాష్ట్రీయ- ప్రాంతీయ ప్రభుత్వాలకీ వీటికీ మధ్యవుండే సంబంధములూ మా సూచనలలోని రాజ్యాంగ నిర్మాణానికి సంబంధించిన ప్రధాన సమస్యలలోకి చేరుతవి.

ప్లానునిర్ణయించే సంస్థ

4. ఈ ప్లాను అమలులోనికి వచ్చేరోజునుండీ 15 సం॥ లోపు భారతదేశంలోని సగటు తలాదాయం రెట్టింపు చెయగాలనే ఈ ప్లానుయొక్క ముఖ్యోద్దేశం గత జనాభా లెక్కల ప్రకారం సంవత్సరానికి అయిదు మిలియనుల జనాభా పెరుగుతుందని తేలటంచేత 15 సం॥ లో సగటు తలాదాయం రెట్టింపవాలంటే ప్రస్తుతమున్న మొత్తపు జాతీయాదాయం మూడురెట్లు పెరగాలని మేము అంచనా వేస్తున్నాం. ఈ అభివృద్ధిరావాలంటే వ్యవసాయముయొక్క నికరపు వుత్పత్తి ప్రస్తుతమున్న దానికి రెట్టింపుపైగా, పరిశ్రమలు (పెద్దవీ చిన్నవీ) అయిదు రెట్లుగా పెరగాలని మేము చూస్తున్నాం ఇప్పటికీ ఇంకా మన ఆర్థిక జీవనం వ్యవసాయాన్నే ప్రధానంగా ఆశ్రయించుకు వుంటుంది. కొద్దిగా వ్యవసాయంమీద వత్తిడి తగ్గా

ప్లానుయొక్క ఆదర్శం

పెట్టుబడి సమస్య

భావాలు కలవారు ఈఖర్చును అనుష్ఠాన యోగ్యమైనది కాదని భావించవచ్చును. ఇలాంటి విషయాల్లో యుద్ధం అనేది పెద్ద బోధకుని వంటిది. ఇటీవలి లండను ప్రసంగంలో వేవెల్ ప్రభువు ఇలా చెప్పారు. "యుద్ధనిర్వహణకోసం ఇంత మొత్తంగా డబ్బు లభిస్తూ వుండటం నాకు చాలా చోద్యంగావుంది. కాని శాంతిసమయంలో మనలను ఎదుర్కొనే దారిద్ర్యమూ, అవిద్యా, నిరుద్యోగము,అనారోగ్యములను నిర్మూలించటానికి ఏజాతీ ఇంత ధనాన్ని తేగలిగి యుండలేదు." యుద్ధం ప్రారంభమైనది మొదలు చాలామంది జిజ్ఞాసులను కలవరపరచే ఈ ప్రశ్నకు ఒకటే సమాధానమున్నది. డబ్బనేది ఒక దేశముయొక్క ఆర్థిక జీవనానికి యజమాని కాక దానిని పెంపొందించే సాధనమై, భృత్యభాగమువహించినదిగానున్నది. ఒక దేశముయొక్క నైసర్గిక సంపదయే దాని నిజమైన భాగ్యం. డబ్బనేది, మానవశక్తి. ఈనైసర్గిక సంపదకు ఒక నిశ్చితరూపం ఇవ్వడానికి ప్రయోగించబడే కొలముట్టు మాత్రమే. ఈసమస్యను ఈ దృక్కోణంలో పరిశీలిస్తే మా స్కీములో మేము సూచించిన వ్యయం మనశక్తికి అందుబాటులోనే వుందని మాభావన. వస్తుతదృష్ట్యా చూస్తే దేశానికి ఇది చాలా లాభదాయకమైన పెట్టుబడికూడాను.

వివరణ

౮. ఈ విజ్ఞప్తిలోవున్న వ్యయం వుత్పత్తి ఆదాయానికి సంబంధించిన చాలా అంచనాల విషయంలో మేము కొన్ని విషయాలు వివరించాల్సిన అవసరమున్నది. ఈవిషయంలో మాకు తగినంత లెక్కలు

దొరక్క పోవటంచేత ఆ అంచనాలను షుమారుగా తీసుకొని వాటి విలువను సాపేక్షకంగా మాత్రమే నిర్ణయించాలి. చాలా అంచనాలను మేము డబ్బు అంకెలలో యిచ్చినప్పటికిన్నీ వాటివల్ల మనకువచ్చే వస్తువులు పరికరముల సంఖ్యయే మాదృష్టిలో ప్రధానంగా వున్నది. ఈ విజ్ఞప్తిలో మొదటి నుంచి చివరదాకా డబ్బును మేము కొలతబద్దగా మాత్రమే నిర్ణయించాం. డబ్బు అంకెలుకూడా 1931-39 మధ్యవున్న సగటుధరల ప్రకారం రూపాయల్లో యిచ్చాం.

## II

## కనీస జీవన ప్రమాణావసరాలు

కనీస జీవన ప్రమాణనిర్వచనం

9. హిందూ దేశముయొక్క నైసర్గిక సంపదలను పూర్తిగా వినియోగించుకొని ఆర్థికోత్పత్తిని ఎక్కువచెయ్యటమే ఎలాంటి ప్లానుయొక్క అంతిమ ఆదర్శమై వుండాలి. మేము సూచించే ప్రణాళిక 15సం॥లలో పూర్తి అమలులోకి రావాలి. దాని ఆశ్రయం మానవజీవిత కనీసావసరాలు తీర్చబడి, ఆపైన కొంత సబబైన అదనపు భాగ్యం మిగలాలి. మేమనుకునే జీవన ప్రమాణాన్ని కూర్చిన ప్రాహాలను ఈదిగువ యిస్తున్నాం. ప్రస్తుత దేశస్థితుల ననుసరించి కనీసపు జీవితావసరములనగా నేమియో మేమీ అధ్యాయంలో స్పష్టంగా నిర్వచిస్తున్నాం. మానవశరీరానికి కావలసిన తిండీ, గుడ్డా, వుండటానికి యిల్లూ యివేకాక విద్యాకూ, ఆరోగ్యానికి కావలసిన వసతులుకూడా కల్పించబడాలి. [illegible] జీవన ప్రమాణానికి కావలసినవాటిని

గూర్చియు, వాటిని సంపాయించటానికి మనం ఏరీతి ప్లాను వెయ్యాల్లో మహాసభల మేము చర్చించాలి

10. మనదేశం వ్యవసాయక దేశమైనప్పటికీ జన సంఖ్యలో చాలామందికి తినడానికి సరిపడ తిండి లేదు. ఇంకా ఎక్కువమందికి సుష్టయిన భోజనం లేదు.

పౌష్టికమైన తిండి

ఆహార శాస్త్రజ్ఞులు తమ పరిశోధనల ద్వారా మనదేశంలోని వయోజనులకు ఎలాంటి భోజనముండ. వల సింది ఈ క్రిందివిధంగా నిర్ణయించారు.

పెద్దవానికి రోజుకు కావలసిన ఆహారం (ఔన్సులలో)

| | | |
|---|---|---|
| 1 | ధాన్యాదులు | 16 |
| 2 | పప్పుదినుసులు | 3 |
| 3 | పంచదార | 2 |
| 4 | కాయగూరలు | 6 |
| 5 | పళ్లు | 2 |
| 6 | కొవ్వులూ, నూనె | 1.5 |
| 7 | పాలు లేక | 8 |
| | మాంసం, చేపలూ, గుడ్లు | 2.3 |

11. ఈ భోజనం శక్తి విలువ 2 వేల 6 వందల క్లాలరీలు. వంటశాలలోనూ భోజన గదిలోనూ కొంత దుబారా అయినా, తనకు కావలసిన పౌష్టికమైన భోజనం రోజుకు 2500 క్లాలరీలు.

భోజనపు విలువ

ఇప్పుడు మనకున్న ఆహార పదార్థాలను సమానంగా పంచినా జనాభా కేమా సరిపోవు. మన జనాభాకి సరిపడ తిండిని సంపాయించాలంటే ఆహార పదార్థాల ఉత్పత్తి పెరగాలి. యుద్ధానికి పూర్వం

ప్రణాళిక పరిలవ్యాకారం హైన చెప్పుకొనిన రెండవదే కొద్దీ సం|
త్సరాలు పెరుగుతున్న వస్త్రానికి 15 గ. పెరుగుతున్న
వ్యక్తులకు యింకా తక్కువ అవుతుందని మాత్రం 1959
మి. జనాభా ఈ లెక్క ప్రకారం సం॥ రానికి తలకి కొద్ది
కొద్ది 21 కోట్ల గజాలు

12. తిండితర్వాత ప్రధానమైనది గుడ్డల సమస్య. దానికి సంఘ ప్రయోజనమున్నది. దేశంయొక్క శీతోష్ణస్థితి
పరిస్థితులు, అలవాట్లు, జీవన పద్ధతులు, ఆచా
గుడ్డలు రాలననుసరించి వేసుకొనే దుస్తుల స్వభావం
మారుతూ వుంటుంది. మనదేశంయొక్క భిన్న ప్రాంతాల
లోని పరిస్థితులలో ఈ విషయంలో చాలా భేదావుంది అందు
వలన దేశానంతటికీ ఒకే పరిమాణ దుస్తుల ప్రమాణాన్ని నిర్ణ
యించటం కష్టం. యితర దేశాల పరిస్థితులను బట్టి షుమారైన
ఒక ప్రమాణాన్ని నిర్ణయించటం సాధ్యమైనదే. 1928-29 సం॥
రాలలో వస్త్రోత్పత్తి ప్రత్యున్నత శిఖరాలనందుకున్నవి. ప్రపంచ
మంతటిలోనూ హెచ్చుము మీద ప్రతివాని క్రిందట్లోనూ,
స్వంతంగా వాడుకున్న దుస్తుల సరాసరి 4ం చ.గజాలు కొన్ని
దేశాల లెక్కల వివరాలు (వస్త్ర వాడకంలో) ఈ క్రింది
విధంగా వుంది.

1929 లో ప్రతిమనిషి వాడిన మొత్తవస్త్రాలు (చ.గజాలలో)

| | | | |
|---|---|---|---|
| అమెరికా | 61.0 | కెనడా | 37.7 |
| స్వీడను | 36.0 | జర్మనీ | 34.0 |
| మలయా | 30.6 | డెన్మార్కు | 30.0 |
| జపాను | 21.4 | ఈజిప్టు | 19.1 |

| | | | |
|---|---|---|---|
| బ్రెజిల్ | 15.9 | ఇరాక్ | 16.9 |
| ఇండోనేషియా | 16.1 | గ్రీసు | 15.0 |

13. ఈ లెక్కల ప్రకారం హిందూదేశంలో ప్రతి మనిషికీ సగటున 30 గజాలగుడ్డ సరిపోతుందని నేషనల్ ప్లానింగు కమిటీ అంచనా వేసింది. 1941 జనాభా ప్రకారం మన దేశానికి కావలసినది 11670 మిలియన్ల గజాలగుడ్డ. గజానికి 3 అణాలచొప్పున దీనికయ్యే ఖర్చు 255 కోట్లు.

గుడ్డకవేజ్యాలన్నీ

14. ఎండనుండీ వాననుండీ వాతావరణంయొక్క వ్యత్యాసాలనుండీ సురక్షితంగా వుండడం మానవజీవిత ప్రాథమికావసరాలలో ఒకటి. గంటకి ప్రతిమనిషికి 3000 ఘనపుటడుగులు చల్లనిగాలి కావాలి. అందుకై ప్రతివానికీ 100 చదరపుటడుగుల వైశాల్యంగల ఇల్లు కావాలి. జాతీయావసరాలకన్నా, సామాజిక సాంప్రదాయాలను బట్టి కట్టించిన ఇల్లు ఆకారముంటుంది. "ఇల్లనేది ఎండావాననుండి తప్పించుకోటానికేనా, అన్నం వండుకోటాకీ, నిద్రపోవటానికే కాదు. చాలా సాంఘిక శుభాశుభ కార్యాలకి కేంద్రంగా వుంటుంది" మేమిచ్చిన పట్టిక కనీస ప్రాతిపదికావసరాలకు సంబంధించినది. 1941 జనాభాలెక్కల ప్రకారం మనదేశంలోని ఇళ్ళసంఖ్య 76 మిలియన్లు. పట్నాలలో 10 మిలియన్లు. గ్రామాలలో 66 మిలియన్లు. 1931 లో ఇంటికి ఐదుగురు. 1941 లో 5.1 మంది వున్నారు. ప్రతిమనిషికీ కావలసిన గృహవిస్తీర్ణాన్ని సూచించటం చాలాకష్టం. పారిశ్రామిక నగరాల్లో ఈ విషయమై చేయబడిన భోగట్టా ఇళ్ళల్లో జనం కిక్కిరిసి వున్నా

రని తెలుస్తోంది. బొంబాయి రాష్ట్రంలో పారిశ్రామిక ప్రదేశాలలో ఈ క్రిందివిధంగా వున్నవి. బొంబాయిలో 27.53 చ. అ. అహమ్మదాబాదులో 43.64. షోలాపూరులో 24.03 చ.అ (1933 లెక్కలు)

ఇల్లకయ్యే ఖర్చు

15. ప్రతిమనిషికీ 100 చ. అ. ఇల్లు వసతి నిర్మించి పెట్టినట్లయితే ప్రతి ఇంటికీ సగటున 500 చ.అ. విస్తీర్ణం కావలి. ప్రతి ఇంట్లోనూ వసతులుండాలి. అట్టి ఇంటిని కట్టాలంటే గ్రామాల్లో 400 రూపాయలు, పట్నాల్లో 800 రూ అవుతుంది. మన గృహ నిర్మాణం యీ ప్రమాణాన్ని అనుసరించి ప్రారంభిస్తే ఇప్పటికు పల్లెల్లోనూ, పట్నాల్లోను ఇళ్లను తిరిగి కట్టాలి. మరికొన్ని కొత్తవి అవసరంగా కూడా నిర్మించాలి. దీనికయ్యే ఖర్చు వ్యవస్థాయింపగా 1400 కోట్లు రూపాయలు. మొత్తము పెట్టుబడికి 100కి 7-50 చొప్పున వడ్డీ ఇస్తూ ప్రతి సం॥ రానికి అయ్యే మరమ్మతులు లెక్క 250 కోట్లు రూపాయలు.

గృహపరిమాణం

16 నివాసమునకే గాక సాంఘిక కేంద్రంగా కూడా ఇల్లువుండాలంటే దానికి కొంత నివేశన స్థలం, గాలివచ్చే సౌకర్యం, వెలుతురు, వేడి చెత్తా చెదారం పోయేమార్గం, నీటి సరఫరా కావాలి. శీతోష్ణ పరిస్థితులు, సాంప్రదాయములూ, అందు బాటులో వున్న స్థలాన్నిబట్టి ఈ ప్రమాణాలు మారుతూవుంటవి. ఎవరికి వారే స్థానిక పరిస్థితులనుబట్టి నిర్ణయించుకోవాలి.

17. భౌతికావసరాలు తీరిన తర్వాత ప్రతిమనిషికీ సబబైన ఆరోగ్య ప్రమాణముండాలి. ప్రస్తుతం దేశంలో

ప్రస్తుత ఆరోగ్యస్థితి

నున్న ఆరోగ్య పరిస్థితి చాలా శోచనీయమైన స్థితిలో వున్నది. ఈ క్రింది లెక్కలను గమనించండి.

## శిశు మరణాలు.

| | 1000 కి జననమరణాలు. | | సం॥ లోపున మరణించిన వారి సంఖ్య 1000 కి | జీవించే వయః పరిమితి సం॥లలో | |
|---|---|---|---|---|---|
| | జననం | మరణం | | పురుషులు | స్త్రీలు |
| కెనడా | 20.3 | 9.6 | 61 | 58.96 | 6[illegible].73 |
| అమెరికా | 17.3 | 10.6 | 48 | 60.60 | 64.50 |
| జర్మనీ | 20.3 | 12.3 | 60 | 59.86 | 62.81 |
| ఇంగ్లాండు | 15.3 | 12.2 | 53 | 60.18 | 64.40 |
| ఆస్ట్రేలియా | 17.7 | 9.9 | 38 | 63.48 | 67.14 |
| జపాను | 27.0 | 17.6 | 114 | 46.92 | 49.63 |
| ఇండియా | 33.0 | 21.8 | 167 | 26.91 | 26.56 |

18. మన జనాభాకు సరైన ఆరోగ్య ప్రమాణముంటేనేగాని జీవన ప్రధానావసరాలు తీర్చబడినట్లు కాదన్నమాట.

ప్రజారోగ్య అవసరాలు

దాన్నిగురించి మనం ప్రత్యేకంగా ఆలోచించటం ముఖ్యం. వాటిని రెండు శీర్షికల క్రింద మనం విభజించవచ్చును. (1) పరిశుభ్రత, నీటి సరఫరా, టీకాలు వేయటం, అంటువ్యాధి నివారణోపాయం,

శిశువులు గర్భిణీ స్త్రీల క్షేమం కొరకైన నివారణోపాయాలు. (2) తగిన వైద్యసహాయం మొదలైన నిర్మూలనోపాయాలు.

19. ఇప్పటికి మనకున్న నివారణోపాయాలు చాలినంతగా లేవు. టీకాలువేయటంవల్ల మశూచికం కొన్నిగా తగ్గినా వ్యాధివల్ల చాలామంది మరణిస్తున్నారు 1945-46 మధ్య బ్రిటిషు ఇండియాలో సగటున 67,189 మంది చనిపోయారు. "టీకాలు తిరిగి తిరిగి వేయటంవల్ల ఈ వ్యాధి నిర్మూలింపబడుతుంది గనుక తగిన యత్నాలు ప్రత్యేకంగాను చేయబడాలి." బ్రిటిషు ఇండియాలోని 1471 పట్నాలలో 1938 లో 1/4 మిలియన్లకు జనాభా కలిగిన 253 పట్నములు మాత్రమే సరైన నీటి సరఫరా సౌకర్యాన్ని కలిగియున్నవి. మురికినీరు, శుచిగానూ, పరిశుభ్రంగానూ లేవు. పల్లెటూళ్లలోని స్థితి మరింత మధ్వానంగా ఉంది. మాతృ శిశుపోషణ కేంద్రాలు పల్లెల్లోనూ, పట్నాలలోనూ తగినంతగా లేవు. 1939 లో 1000 కి 156 మంది మాతా శిశువులు చనిపోయారనే సంగతి ఈ పై విషయాలు రుజువుచేస్తున్నవి.

నివారణోపాయాలు చాలినంతగా లేకపోవటం.

20. 1939 లో, బ్రిటిషు ఇండియాలో 74,000 మంచాలు కలిగిన 7,300 ఆస్పత్రులు డిస్పెన్సరీలు మాత్రమే వున్నవి. ప్రతి ఆస్పత్రి 41,000 మందికి సేవచేస్తోంది. ప్రతి మంచం సగటున 4000 మందికి ఉపయోగిస్తోంది. మనదేశంలోవున్న డాక్టర్లు 42,000 నర్సులు 45,00 అంటే 9 వేల మందికి ఒక డాక్టరూ

వైద్య సౌకర్యాల లేకపోవటం

86 వేల మందికి ఒక నర్సూ వున్నారన్నమాట. ఇంగ్లండులో 776 మందికి ఒక డాక్టరూ 435 మందికి ఒక నర్సూ వున్నారు.

21. నివారణ నిర్మూలనోపాయాలు ఈ క్రింది విధంగా వుండాలి.

కనీసారోగ్య పరిమాణం

(1) గ్రామాల్లోనూ శుభ్రతకు నీటి సరఫరాకు తగిన నీటి ఏర్పాట్లు వుండాలి. (2) ప్రతి గ్రామానికీ ఒక ఆస్పత్రి కావాలి. (3) పట్నాలలో జనరల్ ఆస్పత్రులు మాతా శిశు, పోషణాలయాలూ కావాలి, (4) క్షయ, కేన్సరు, కుష్టు, సుఖ వ్యాధులను బాగుచేసే ప్రత్యేక వైద్యాలయాలు కావాలి.

22. పల్లెప్రాంతాల్లో శుచి ఏర్పడాలంటే, అక్కడ ఏదైనా బోధనప్రచారం జరగాలి. పట్నాలలో ప్రత్యేకమైన

శుభ్రతా నీటి సరఫరా

పద్ధతులు అవలంభింపబడాలి పల్లెల్లోనూ, పట్నాలలోనూ నీటి సరఫరా ఏర్పాట్లు నీటి వనరు లేనిచోట్ల సరిగా వుండాలి. శుచికీ, నీటి సరఫరాకూ నూరుకోట్లు ఖర్చవుతుందని మా అంచనా 100 కి 7-8-0 చొ॥న లెక్కవేస్తే సం॥నికి అయ్యే ఖర్చు దీని మీద 7 ½ కోట్ల రూపాయలు

23. పల్లెటూరి ఆస్పత్రికి ఒక చదువుకున్న డాక్టరూ, అర్హతగలిగిన ఇద్దరు నర్సులూ, శిక్షణపొందిన ఒక మంత్ర

పల్లెసీమల ఆస్పత్రులు

సానీ కావాలి. వాళ్లు గ్రామారోగ్యాన్ని పెంపొందించే నివారణ నిర్మాణ కార్యాలకు కొనసాగిస్తారు. 1941 జనాభా ప్రకారం ప్రతి గ్రామపు సగటు జనాభా 517 మశూచికానికి. ఇతర అంటువ్యాధులకు టీకాలు వాళ్లే వేస్తారు. రోగులకూ, గర్భిణీ స్త్రీలకు వైద్యసహాయంకూడా వాళ్లే యిస్తారు. గ్రామ పాఠశాలలోనివారి ఆరోగ్యాన్నికూడా వాళ్లే తనిఖీ చేస్తారు.

ఆస్పత్రుల కయ్యే ఖర్చు

24. 1200 చ. అ. విస్తీర్ణమున్న ఒక ఆస్పత్రిని కట్టాలంటే 10,000 రూపాయ లౌతుంది. ప్రారంభపు ఖర్చుకూడా అంతే అవుతుంది. వుద్యోగుల జీతాలు, మందుల ఖర్చు 9,000 రూపాయ లౌతవి. ఇతరంగా ప్రాక్టీసు చేసుకునే డాక్టర్ల సహాయం కూడా ఇది కాక వుంటుందని వూహిస్తున్నాం. గ్రామ సీమల ఆరోగ్యానికి అయ్యే ఖర్చు ఈ క్రింద యివ్వబడినది.

బిల్డింగులు, ప్రారంభపు ఖర్చు 132 కోట్లు
ప్రతి సం॥ అయ్యే ఖర్చులు 13½ ,,
బిల్డింగులను పోషించటానికి 100 కి 7-8-0-చొ॥ న 9.9

జనరల్ ఆస్పత్రులు

25. పట్నాలలో ప్రతి 10,000 మందికి 40 మంచాలు వుండే ఆస్పత్రి కావాలి. మనదేశంలో వుండేపట్నాల యొక్క సగటు జనాభా 18365 ప్రతి పట్నానికి 40 మంచాలున్న 2 ఆస్పత్రులు గానీ, 80 మంచాలున్న ఒక ఆస్పత్రిగానీ కావాలన్నమాట. స్థానిక వాసుల అవసరాలు తీర్చటమే కాకుండా ప్రవీణుల

సలహా ప్రకారం ప్రాంత పల్లెక్షయరోగులకు ప్రత్యేకచికిత్స ఈజనరల్ ఆస్పత్రులలో జరగాలి. 40 మంచాలున్న ఇలాంటి ఆస్పత్రి కయ్యే ఖర్చు 40,000 రూపాయలు. మిగతా జీతాలు, ఖర్చులు మొదలైనవి లెక్క వేసుకుంటే 28 వేల రూపాయలవుతుంది. ఇక్కడ కూడా స్వచ్ఛందంగా సర్వీసు చేసుకునే వాళ్ల సహాయం ముంటుందని మేము భావిస్తున్నాం. జనరల్ ఆస్పత్రులకయ్యే మొత్తపుఖర్చు ఈ క్రిందవిధంగా వుంటుంది

| | |
|---|---|
| బిల్డింగులు ప్రారంభపు ఖర్చులు | 22 కోట్లు |
| సంవత్సరానికయ్యే ఇతర ఖర్చులు | 15 ,, |
| బిల్డింగులు పోషించడానికి 1.08 7-8-0 చొ॥ అయ్యే ఖర్చు | 1.5 ,, |

26. జనరల్ ఆస్పత్రులకు తోడు మనదేశంలో ప్రతి పట్నంలోనూ, గర్భిణీ స్త్రీల ఆస్పత్రులు కూడా వుండాలి.

గర్భిణీ స్త్రీల ఆస్పత్రులు

1939 లో రెండు లక్షలమంది గర్భిణీ స్త్రీలు చనిపోయారు. ప్రసవ వైద్యసహాయం వుంటే ఇంతమంది చనిపోయేవారు కాదు. ఇండియన్ మెడికల్ రివ్యూ ఇలా చెబుతోంది "గర్భిణీస్త్రీ ప్రసవ సమయంలో కాపాడబడాలి. అది ఆరోగ్య సర్వీసు" ప్రస్తుతం వున్న ఆస్పత్రులలోనున్న మంత్రసానులు గర్భిణీ స్త్రీలకు సహాయం చెయ్యాలి. పట్నాలలో దానికి ప్రత్యేకం గ వుండడం అవసరం. ప్రతి పట్నంలోనూ 40 మంచాలున్న గర్భిణీ స్త్రీల ఆస్పత్రి ఒకటి వుండాలి. అట్టి ఆస్పత్రి భవన నిర్మాణానికి ప్రారంభపు ఖర్చులతో పాటు 30 వేల రూపాయలవుతుంది. నిర్వహణఖర్చులు 24 వేల రూపాయలవుతాయి.

మన దేశంలోని అన్ని పట్నాలలోనూ గర్భిణీస్త్రీల ఆస్పత్రుల మొత్తం ఖర్చు ఈక్రింది విధంగా వుంటుంది.

| | | |
|---|---|---|
| | | కోట్లు |
| బిల్డింగులు, ప్రారంభపుఖర్చు | 8 | ,, |
| సం॥నికి నిర్వహణఖర్చు | 6 | ,, |
| బిల్డింగులపోషణకు 100 కి 7-8-0 చొ॥న | 60 | లక్షలు |

27. క్షయ, కాన్సర్సు, సుఖవ్యాధులు, పిచ్చిని నివారణ చేసే వైద్యాలయాల్లో 1,50,000 మంచాలు వుండాలి. ఈ

ప్రత్యేక చికిత్స

వైద్యాలయ భవనాలకీ వాటిల్లో సామగ్రికీ 19 కోట్లవుతుంది. మరల మరల అయ్యే ఖర్చు 11 కోట్లు. బిల్డింగులు, సామగ్రి పోషణకు 1.5 కోట్లు అవుతుంది.

పరిశారోగ్యాని కయ్యే ఖర్చు

28. మొత్తం ఆరోగ్యానికయ్యేఖర్చు ఈక్రింది విధంగా వుంటుంది.

| కోట్లలో | ఒకసారి అయ్యేఖర్చు | తిరిగి తిరిగి అయ్యేఖర్చు |
|---|---|---|
| మంచినీటి సరఫరాకు | 100 | 7.5 |
| గ్రామ ఆస్పత్రుల్లో | 132 | 141.9 |
| జనరల్ ఆస్పత్రులు | 22 | 16.5 |
| గర్భిణీస్త్రీల ఆస్పత్రులు | 8 | 6.6 |
| ప్రత్యేక వైద్యాలయాలు | 19 | 12.5 |
| మొత్తం | 281 | 185.0 |

29. పదేళ్ళపైన ప్రతివారూ చదవనూ వ్రాయనూ తెలిసివుండాలి. వ్యష్టి సమిష్టి జీవన రంగములందు అభిరుచి కలిగివుండాలి. ఐదు. పైబడిన వయసుగలవారిలో 100 కి 14.6 మంది చదువుకున్నవారు. ప్రపంచంలో అభివృద్ధిగాంచిన దేశాల్లో ఈ శాతము 80 కి పైగా వున్నది. "భారత ప్రజాసామాన్యంలో ఎక్కువ భాగం నిరక్షరకుక్షులవటంచేత దారిద్ర్యం విస్తారంగా వ్యాపించివున్నది."

కనీసపు విద్యా వసతులు

30. ప్రతి గ్రామంలోను ఐదు తరగతులవరకు ఒక స్కూలు వుండాలి. ఇందుకు కావలసిన బిల్డింగులు, సామగ్రి ఖర్చు పదిహేనేళ్లలో 66 కోట్లు అవుతుంది. ప్రతి స్కూలుకి ఉపాధ్యాయులు కావాలి. 30 మంది విద్యార్థులు పట్టాలి. ప్రాథమిక పాఠశాలలకు పదిహేనేళ్లలో అయ్యేఖర్చు 20 కోట్లు.

ప్రాథమిక విద్య, దానికయ్యే ఖర్చు

31. పల్లెటూరి మాస్టర్ల జీతాలు పెరగాలి. ఇప్పుడవి చాలా తక్కువగా వున్నవి. ప్రతి వుపాధ్యాయుని క్రింద పిల్లలసంఖ్య ఎక్కువచేసి రోజులో కొంత భాగం మాత్రమే చదువు చెప్పించి సరైన పాఠ్యప్రణాళిక నిర్ణయించి, ఇంకా ఇలాంటి కొన్ని సంస్కరణలుచేస్తే సంతృప్త వేతనాలు పెంచవచ్చునని కొంతమంది విజ్ఞానవేత్తలు చెబుతున్నారు. [illegible] సంవత్సరాలు క్రిందవున్న పిల్లలసంఖ్య పెంచితే 100 కి 50 పాళ్లు ఖర్చు తగ్గుతుంది. నానావతి సమితివారు నియమించిన విద్యా ప్రవీణుల సంఘం పైనా విద్యావిధాన పునర్నిర్మాణాన్ని గురిం

[illegible]

చి యిలా చెబుతోంది "ఇండియాలో ఒక్కొక్క పంతులు 30 మంది పిల్లలకు చదువు చెబుతున్నారు. ఇంకా ఎక్కువ విద్యా ప్రచారమున్న దేశాలలో ఇంతకన్న రెండు రెట్లు, మూడు రెట్లు గానూ వున్నది. ఈ పరిస్థితుల్లో ఈ ఖర్చుతో రెండు మూడు రెట్లు పిల్లల్ని ఒక్కొక్క పంతులుకు అప్పగించితే ఒక్కొక్క పంతులుకు 50 లేక 60 మంది పిల్లలను అప్పజెప్పవచ్చుని తెలుస్తోంది". ప్రస్తుత పద్ధతే అమలులో వుంటుందనుకుంటే 6-11 సం॥ మధ్య పిల్లలకు ఇవ్వబడే నిర్బంధ ప్రాథమికవిద్య కయ్యే సాలుసరి ఖర్చు పల్లెల్లో విద్యార్థికి సగటున 15 రు. పట్నాలలో 25 రు అవుతుంది. ఖర్చు ఈక్రింది విధంగా వుంటుంది.

| | |
|---|---|
| పల్లెల్లో విద్యార్థులు | 44.1 మిలియన్లు |
| విద్యార్థికి సగటు ఖర్చు | 15 రూపాయలు |
| మొత్తం సాలుసరి ఖర్చు | 66 కోట్లు |
| పట్నాలల్లో విద్యార్థులు | 6.5 మిలియన్లు |
| విద్యార్థికి సగటు ఖర్చు | 25 రూపాయలు |
| మొత్తం సాలుసరి ఖర్చు | 16 కోట్లు |
| పల్లెల్లోను పట్నాల్లోను మొత్తం అయ్యే ఖర్చు | 82 ,, |
| బిల్డింగుల పోషణకు 100 కి 7-8-0 చొ॥ అయ్యే ఖర్చు సం.కి | 6 కోట్లు |

32. 11 ఏళ్ళపైన 50 యేళ్ళ లోపువారికి అక్షర ప్రచారం జరగుటయే వయోజనవిద్యయొక్క ప్రధానోద్దేశం.

వయోజన విద్య

3 లేక 6 నెలల కాలంలో ఒక చిన్న పాఠ్యప్రణాళికాబోధన వారికి పూర్తవ్వాలి. పిల్లలకన్న

వయోజనులకే తొందరగా చదువు అబ్బుతుంది. ఇది అందరి అనుభవము. రాష్ట్రీయ స్వాతంత్ర్య ప్రారంభానంతరం వయోజనవిద్యా ప్రయోగంలో ప్రతివానికి 4 రు. ఖర్చవుతుందని తేలింది. 1941 జనాభా ప్రకారం 200 మిలియన్ల విద్యావిహీనులగు వయోజనులున్నారు. 11-50 సం||ల మధ్యగల వయోజనులు కొందరు చనిపోవచ్చుగనుక ఈసంఖ్య ఇంకా తగ్గుతుంది. ఈరెండుకారణములనుబట్టి వారిసంఖ్య 165మిలియనులనుకోవచ్చు. 15 సం|| దాకా ఈ కార్యక్రమం నడుస్తూ వుండవలసిందే. మనిషికి 4 రు. చొ||న వయోజనవిద్యకయ్యే ఖర్చు 66 కోట్లు. ఒకసారి చదువువచ్చినవానికి మళ్ళీ నేర్ప నవసరంలేదు. కనుక దీనికి సాలుసరి ఖర్చులుండవు. ప్రాథమిక సెకండరీ పాఠశాల్లోగాని, లేకపోతే వీరు పనిచేసే స్థలాల్లో గాని వుదయాన్నో, సాయంత్రమో తరగతులు పెట్టవచ్చు గనుక బిల్డింగుఖర్చులు లేవు. దానికయ్యే మొత్తపుఖర్చు ఈ క్రిందివిధంగా వుంటుంది.

ప్రాథమికవిద్యకు ఒకేసారి అయ్యేఖర్చు [illegible] కోట్ల రు. మరలమరల అయ్యేఖర్చు [illegible] కోట్ల రు. వయోజనవిద్యకు 66 కోట్ల రు.

జీవనానికయ్యే కనీసపు ఖర్చు

3[illegible]. కనీసపు జీవ ప్రమాణానికి అయ్యే మొత్తంఖర్చు ఈక్రింద చూపించబడింది. దానిలో కట్టెల ఖర్చు మొదలగు స్వల్పాంశములకయ్యే ఖర్చు లేదు.

| ఖర్చుపెట్టబడవలసిన ఆదాయం కోట్లలో | |
|---|---|
| భోజనపుఖర్చు | 2,100 |
| గుడ్డలఖర్చు | 260 |

| | |
|---|---|
| గృహాలకయ్యే ఖర్చు | 260 |
| ఆరోగ్యానికీ, మందులకు అయ్యేఖర్చు | 190 |
| ప్రాథమికవిద్యకు | 90 |
| మొత్తం | 2,900 |

*కనీసప్రమాణానికి తగిన ఆదాయం*

34. కనీసపు జీవనప్రమాణానికి తలకు కావలసిన ఆదాయం యుద్ధపు పూర్వఖర్చులప్రకారం 74 రు. బ్రిటిషు ఇండియాయొక్క ప్రస్తుతపు జాతీయాదాయపు అంచనా 1931-32 లెక్కలప్రకారం తలకు 65 రు||లకు మించదు. 1939 లెక్కప్రకారం జనాభా పెద్దదగుటచేత ఇంకా తక్కువవుంటుంది. 1931 నుంచి సం||నికి 5 మిలియన్లు జనాభా పెరుగుతోంది. కాని జాతీయాదాయమేమి పెరగటంలేదు. కనుక మన ప్రజలంతా మానవుల్లాగా బ్రతకాలంటే ప్రస్తుత జాతీయాదాయం పెరగాలన్నమాట.

## III

## ఆర్థిక ప్రణాళిక వివరణ

*తక్కువ జాతీయాదాయం*

35. లోగడ చర్చనుబట్టి మన ప్రస్తుత జాతీయాదాయం కనీస జీవనప్రమాణానికికూడా పరిపోదనే తేలింది. ఒక నిర్ణీతమగు ప్లానుప్రకారం మననైసర్గిక సంపదలను అభివృద్ధిచేసికొన్నచో ప్రతిమనిషికీ కావలసిన కనీసపు జీవితావసరాలను పొందగలుగుటతోమాత్రమే మనము తృప్తిపడజాలము. కనీసపు జీవితావసరాలు లభ్యమైన తర్వాత విజ్ఞానానికీ, భోగవిలాసాలకీ అనవసరమైన సంపద

పారిశ్రామికదేశాల్లో ప్రజలెలాగా జాతీయాదాయాన్ని పెంచుటమే నిశ్చిత ఆర్థికకార్యక్రమంయొక్క ఆదర్శమైయుండాలి. మనదేశంలో నిక్షిప్తమైయున్న ముడిసరుకుల పరిమితి విషయమై మనకు సరైన భోగట్టా లేదు. అయినప్పటికీ ఒక సరియైన ప్లానువుంటే, సుశిక్షితమైన నిర్మాణసామర్థ్యంతో మనం పనిచేసినట్లయిన మానవజీవితంయొక్క కనీసావసరములు తీరిపోగా అధికంగా సంపత్తి మిగులుతుంది. యంత్రశక్తి మానవశక్తినీ మనం ప్రయోగించాలి. తలసరికి సంవత్సరానికి 1931 నాటికి ప్రకటించబడిన వివిధదేశాల్లో ఎంత ఆదాయముందో ఈ క్రింద పట్టికలో యివ్వబడింది. ఈ విషయంలో భారతదేశానికీ, ఇతర దేశాలకూ ఎంత వ్యత్యాసముందో దానివల్ల స్పష్టంగా తెలుస్తుంది.

తలసరి సంవత్సరాదాయం రూపాయల్లో

| | | | |
|---|---|---|---|
| అమెరికా | 1,409 | ఫ్రాన్సు | 621 |
| కెనడా | 1,038 | జర్మనీ | 602 |
| ఇంగ్లాండు | 980 | జపాను | 218 |
| ఆస్ట్రేలియా | 792 | బ్రిటిష్ ఇండియా | 65 |

36_ భారతదేశ ఆర్థికాభివృద్ధికై మేము సూచించే ప్లానుయొక్క ప్రస్తేశాన్ని దిగువ వివరిస్తున్నాము. ఈ ప్లాను అమలులో పెట్టబడినప్పటినుండీ 15 సం॥ల్లో

ప్లానుయొక్క లక్ష్యం

మొత్తం జాతీయాదాయం మూడురెట్లు పెరగాలి. 1931-32 లో బ్రిటిష్ఇండియాయొక్క మొత్తపు ఆదాయం 1,766 కోట్ల రూపాయలని అంచనావేయబడింది. 15 సం॥లలో ఈ మొత్తము షుమారు 5,300 కోట్ల రూపాయ

లుగా పెరగాలి. బ్రిటిషు ఇండియాలోని సగటు తలాదాయం సంస్థానాలకు కూడా వర్తించేటట్లయితే మొత్తం జాతీయాదాయం 2,200 కోట్లనుండి 6,600 కోట్లకు పెరగాలి.

సగటు తలాదాయములో పెరుగుదల

37. ప్లాను అమలుపరుపబడిన కాలంలో జనాభా పెరగకుండా తరగకుండా వుంటే, జాతీయాదాయము మూడింతలైతే సగటు తలాదాయంలో కూడా పెరుగుదల వస్తుంది. కాని ఇలా అనుకోవటం సరైనది కాదు, ప్రత్యుత్పత్తి విషయంలో మనకు సరైన లెక్కలు లేనందువల్ల భవిష్యత్తులో మన జనాభా పెరుగుదలను గూర్చి ఎలాంటి సూచన చెయ్యటమైనా కష్టసాధ్యమైన విషయం. అన్నివిషయాలూ పరిశీలించిన పిమ్మట గత పదేండ్లలో జనాభా పెరుగుదల రేటు ఇకముందు కూడా వుంటుందని మేము విశ్వసిస్తున్నాం. ప్లాను అమలులోని [illegible] జననమరణాల రేటు క్షీణిస్తుంది. మరణములకన్న జననములు అతి ఎక్కువవుతవి. మన ప్లాను 1945 లో ప్రారంభమౌతుందనుకోండి. 1960 అంతానికి సంవత్సరానికి 5 మిలియన్ల రేటువొప్పున మన దేశపు జనాభా 489 మిలియన్లవుతారు. మన జాతీయాదాయం మూడురెట్లు పెరగాలంటే తల 1కి 135 రు. వుండాలన్నమాట. ఇది 1931-32 అంకెలకు రెండురెట్లు.

నిరాడంబరాదర్శం.

38. సోవియట్ రష్యాలో ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంనుండి 12 సం॥ లలో జాతీయాదాయం 25 మిలియన్లకు రూబుల్సు నుండి 125 మిలియన్లకు పెరిగింది. అంటే జాతీయాదా

యం ఐదింత లైందన్నమాట. ఈవిషయాన్ని దృష్టిలో పెట్టు కుంటే మాప్రణాళికలో మేము సూచించిన ఆదర్శము గర్వ రహిత మైనది. సోవియట్ రష్యాకున్న జాతీయ సంపదల వైరుధ్యాంగానీ, పరిమితిగానీ మనకు లేదు. అద్భుతమైన ఈ ఫలితాన్ని సాధించటానికి సోవియట్ రష్యా ఎంతో నరబలి చేసింది. ఈమానవ జాత్రికూడా చెయ్యటం మాకు యిష్టం లేక పోవుటచేత మాఆదర్శాన్ని తక్కువగా వుంచాం.

39. మన దేశము యొక్క సమగ్ర జాతీయదాయం మూడింత లవ్వాలని మేము సూచించామంటే, ప్రస్తుతమున్న వ్యవసాయ వృత్తి యొక్క అతి ప్రాముఖ్యం తగ్గి పాళమైన ఆర్థిక నిర్మాణం స్థాపించ బడాలని మేము కోరుచున్నామన్నమాట.

పాళమైన ఆర్థిక నిర్మాణం

1931-32 సం॥ ల లోని జాతీయాధాయపు అంకెలను బట్టి బ్రిటిష్ఇండియాలో మొత్తపు జాతీయాదాయానికి పరిశ్రమలు 100 కి 17 పాళ్లూ, వ్యవసాయము 100 కి 53 పాళ్లూ, వుద్యో గాలు 100 కి 22 పాళ్లూ జేర్చినవని తేలుతోంది. (ఈఆదా యంలో 100 కి 8 పాళ్లు ఈశీర్షికలలో దేనిక్రిందా వర్గీకరింప బడియుండ లేదు) మాప్లానులో ఈశాతములు 35-40-20 గా మారాలని మేము సూచిస్తున్నాం. ఈశాతములను ఆధారంగా తీసుకుంటే మేముద్దేశించిన జాతీయాదాయపు మూడింతలు పెరుగుదలలో పరిశ్రములూ, వ్యవసాయమూ, వుద్యోగాల నుండి వచ్చే నికరాదాయంలో అభివృద్ధి ఈదిగువ విధంగా వుంటుంది.

| రూపాయలు కోట్లలో | 31-32 లో నికరాదాయం | 15 సం॥ల తర్వాత నికరాదాయం | అభివృద్ధి శాతము |
|---|---|---|---|
| పరిశ్రమలు | 374 | 2240 | 500 |
| వ్యవసాయాలు | 1166 | 2670 | 130 |
| ఉద్యోగాలు | 484 | 1450 | 200 |

40. మొదటిసారి చూచేవారికి వ్యావసాయకాదాయాభివృద్ధిని పారిశ్రామికాదాయాభివృద్ధితో పోలిస్తే వ్యవసాయము యొక్క ఎంతో తేడావున్నట్లు కనిపిస్తుంది. స్వభావములో మార్పు లేదు కాని మన పారిశ్రామిక నైసర్గిక సంపదను మన మింత వరకు సరిగా వుపయోగించుకో లేదనే విషయం మనం దృష్టిలో వుంచుకోవాలి. పారిశ్రామికాభివృద్ధిలోని ఈలోటును తీర్చాలంటే ప్రస్తుతమున్న పరిశ్రమలను ఎన్నో రెట్లు పెంచాలని తేలుతోంది. జనాభా పెరుగుదలను గణనలోనికీ, తీసుకున్నప్పటికీ ఈప్లానువల్ల అధికాదాయంవచ్చినప్పటికీ, పరిశ్రమల్లో వుపయోగపడే ముడిసరుకు కావాలనే కోర్కె ఎక్కువైనప్పటికీ మన ఆహార పదార్థాలు కావాలనే కోర్కె తరుగు పెరుగు లేకుండా అలాగే వుంటుంది. గనుక వ్యవసాయము 100 కి 130 పాళ్లు పెరిగితే వ్యవసాయకోత్పత్తి అంతా దేశంలోనే వుపయోగపడుతుంది. 1931-32లో వ్యవసాయమువల్ల జాతీయాదాయంలో 100కి 53 పాళ్లు తేలింది. ఇప్పుడు అది 100కి 40 పాళ్లే అవుతుంది. అయినప్పటికీ మన ఆర్థిక నిర్మాణంయొక్క వ్యావసాయక స్వభావప్రాధాన్యాన్ని అది మార్చదు. మన జనాభాలో ఎక్కువ భాగం వ్యవసాయంలో నిమగ్నులై వుంటారు. 1928 లో ప్రారంభించబడిన ప్రథమ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంనుండీ కూడా పరి

శ్రమలు ఎంత అభివృద్ధిగాంచినప్పటికీ వ్యవసాయంలో నిమగ్నమై యున్న జనాభా సోవియట్ రష్యాలో పెద్దగా తగ్గిలేదు.

**41.** భారత దేశ ఆర్థికాభివృద్ధికై అమలు పెట్టబడే పరిశ్రమలు రెండు శీర్షికలకింద వస్తాయి. (1) ప్రాతిపదిక పరిశ్రమలు (2) స్వీకార యోగ్యములగు వస్తువులను వుత్పత్తిచేసే పరిశ్రమలు.

**పరిశ్రమల వర్గీకరణం**

**42.** ప్రథమమున రెండవ రకపు పరిశ్రమలకన్న ప్రాతిపదిక పరిశ్రమలకే ప్రాధాన్యమవుతుంది. ఈదిగువునవివరించబడినవి

**ప్రాతిపదిక పరిశ్రమలు**

### శక్తి—విద్యుచ్ఛక్తి

గనులూ, లోహములూ, ఇనుము, ఉక్కు, అల్యూమినము, మాంగనీసు మొదలైనవి.

ఇంజనీరింగు— అన్నిరకముల యంత్రములు, యంత్ర పరికరములు మొదలైనవి.

రసాయనములు— పెద్ద రసాయనకములు, సారవంతము చేసేవి, రంగులు, మందులూ మొదలైనవి.

### ఆయుధాలు

రవానా— రైల్వే యంత్రాలూ, పెట్టెలూ, నౌకా నిర్మాణం, కార్లు, విమానాలూ మొదలైనవి.

### సిమెంటు

**43.** ఈప్లానులో చూపించ బడిన ఆర్థికపీఠ నిర్మాణానికి పునాది వంటివి ఈ పరిశ్రమలు. ఆధునిక కాలమందు

**ప్రాతిపదిక పరిశ్రమల ప్రాముఖ్యం**

విద్యుచ్ఛక్తి, యంత్రములు, రసాయనములు మొదలైనవి లేనిదే ఏ పరిశ్రమా స్థాపించ బడలేదు. అలాగే ఎరువులు లేనిదే వ్యవసాయాభివృద్ధి కష్టసాధ్యమే. చాలినన్ని నౌకలూ, తగినన్ని ఇతర రవాణా సౌకర్యాలు లేక పోవుటచేత భారతదేశము వంటి విశాలమైన దేశములో ఆర్థికజీవనాభివృద్ధి కుంటువడివుంటుంది. ఇట్టి పరిశ్రమలు లేక పోవుటచేతనే బ్రిటిష్ సామ్రాజ్యంలోని కెనడా, ఆస్ట్రేలియా లాంటి దేశములకన్న యుద్ధపరిశ్రమలలో భారత దేశముచాలా వెనుకబడి యున్నది. ఈప్లానులు జయప్రదం కావాలంటే సాధ్యమైనంత శీఘ్రంగా ప్రాతిపదిక పరిశ్రమలు ఈ దేశంలో వర్ధిల్లాలని మేము భావిస్తున్నాం.

**శక్తి వుత్పత్తి**

44. ప్రాతిపదిక పరిశ్రమల జాబితాలో శక్తి వుత్పత్తిని మొదట మేము కావాలనే వుంచాం. చిన్న పరిశ్రమలు గానీ పెద్ద పరిశ్రములుగాని అభివృద్ధి కావాలంటే, వ్యవసాయమూ రవాణా సౌకర్యాలు అభివృద్ధి పొందాలంటేనూ విద్యుచ్ఛక్తి అభివృద్ధి చాలా అవసరం. యుద్ధానికి పూర్వం సోవియట్ రష్యా, జపాన్ గాంచిన శీఘ్రార్థికాభివృద్ధీ, ప్రస్తుతయుద్ధ సమయంలో కెనడా గాంచిన అభివృద్ధీ ఆయా దేశములందు విద్యుచ్ఛక్తి మహాత్మ్యమువల్లనే. సోవియట్ రష్యాలో 1920 సం॥ లోనే దేశాన్ని 15 సం॥ల్లో విద్యుచ్ఛక్తి మయం చెయ్యబడాలనే ప్లాను వెయ్యబడింది. ఈప్లాను జయప్రదమైన తర్వాతనే పంచవర్ష ప్రణాళికలు ఆమలులో పెట్టబడినవి. ఈదేశంలో విద్యుచ్ఛక్తిని నీటినుండి తియ్యటానికి చాలా అవకాశములున్నవి. 27 మిల్లియన్ల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి నీటినుండి తీయబడవచ్చు. కాని ఇప్పటికి

ఒక మిలియను కిలోవాట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే తీయబడినది

45. మన దేశంలో అభివృద్ధిగాంచ వలసిన పరిగ్రహార్హమైన వస్తూత్పత్తి పరిశ్రమలు ఈదిగువున వుదహరించబడినవి.

స్వీకారయోగ్య వస్తూత్పత్తి పరిశ్రమలు

నూలు వస్తువులు—నూలు, సిల్కు, వున్ని.
గాజు పరిశ్రమ
తోళ్ల పరిశ్రమ
కాగితపు పరిశ్రమ
పొగాకు పరిశ్రమ
నూనె పరిశ్రమ మొదలైనవి.

46. పైన ఇవ్వబడిన పరిశ్రమల పట్టిక వుదాహరణ కొరకు మాత్రమే ఇవ్వబడినది. ప్రజలయొక్క అభిమానాన్ని బట్టి ఈ పరిశ్రమల యొక్క స్వభావము నిర్ణయింపబడుతుంది. ఆదాయము ఎక్కువైనకొద్దీ వివిధ వస్తువులకొరకు చేయబడే ఖర్చు శాతము మారుతూవుంటుంది. సామాను, పుస్తకములు, కళాత్మకమైన వస్తువులు తక్కువ ఆదాయపు స్థితిలో కన్నా అధికాదాయ దశలో ఎక్కువగా కొనబడతవి. ఎలాంటి పరిశ్రమలు అభివృద్ధి చేయవలసిందీ కాలమును బట్టీ, పరిస్థితినిబట్టీ, ప్రజల అభిరుచినిబట్టీ, నిర్ణయింపబడుతుంది. ఈ ప్రణాళికానుసారం ప్రజలయొక్క అభిరుచులు వారి ఇష్టానుసారముగానే వుంటవి.

కొనుగోలుదారుని యొక్క ఎన్నిక

47. పెద్ద పరిశ్రమతోపాటు కుటీర పరిశ్రమలకు కూడా మన ప్రణాళికలో ప్రధానమైన స్థానమున్నది. దీని

చిన్న పరిశ్రమల కవకాశం

వల్ల వ్యాపారత్వము పెరుగుతుంది. మనము పెట్టవలసిన పెట్టుబడి కొంత తగ్గుతుంది. ప్లాను ప్రారంభదశలో బైటనుండి మనం తేవలసిన పెట్టుబడికూడా తగ్గుతుంది. పెద్ద పరిశ్రమలూ, చిన్నపరిశ్రమలూ, కుటీర పరిశ్రమలూ వీటిలో ఏవి మంచివా అనే విషయాన్ని నిర్ణయించడం చాల కష్టం. అసంఖ్యాకములునూ, పరస్పర విరుద్ధములునూ అయిన విషయములు పెక్కింటిని మన మీ పరిశీలనలో లెక్కించాలి. ప్రాతిపదిక పరిశ్రమలో చిన్న పరిశ్రమలకు తక్కువస్థానముంది. స్వీకార వస్తుపరిశ్రమలలో వాటికి కొంత ప్రధానస్థానముంది. వీనిలోనూ పెద్దశ్రమలకవి అనుబంధంగా వుంటవి.

పరిశ్రమలకు పెట్టుబడి

48. పైన వివరించబడిన పారిశ్రామికాభివృద్ధికర కార్యక్రమాన్ని కొనసాగించడానికి ఎంత పెట్టుబడికావాలో మనం అంచనా వెయ్యటం చాలాకష్టం. మేము సూచించినపరిశ్రమల్లో చాలభాగము క్రొత్తవి. ప్రతి దానికీ కావలసిన పెట్టుబడీ దాని నికరోత్పత్తికి మధ్యవున్న దామాషా తరుచు మారుతూ వుంటుంది. ముడి సరుకుల ధర, విద్యుచ్ఛక్తికయ్యే ఖర్చు మొత్తపు వుత్పత్తినుండి మినహాయిస్తే మిగిలినదే నికరోత్పత్తి అని మేము ఈ సందర్భములో వాడుతున్నాము. పెట్టుబడి అనగా అప్పుగా తీసుకొన్న ధనము రిజర్వుఫండు చెల్లించబడిన ధనముల కలయిక. నీటినుండి విద్యుచ్ఛక్తినితీసే పరిశ్రమకు నూలు పరిశ్రమలకన్నా ఎక్కువ పెట్టుబడి కావలసి వస్తుంది. వుత్పత్తిలో, వుత్పత్తి పద్ధతులను బట్టి, మనం వుపయోగించే నవీనయంత్ర పరికరములనుబట్టి ఈ పెట్టుబడి దామాషాగా మారుతూవుంటుంది.

49. ఈ దేశంలో అమలులోవున్న పరిశ్రమల్లో వుంచబడిన పెట్టుబడి మొత్తం వాటి నికరోత్పత్తి సంబంధమైన లెక్కలు గాని, మనకు అందుబాటులో లేవు. బొంబాయి నూలివడి నూలు పరిశ్రమల యొక్కయు, అసోసియేటెడ్ సిమెంటు కంపెనీలయొక్కయు, టాటా హైడ్రో ఎలక్ట్రిక్ గ్రూపుయొక్కయు' జేలెన్సు పత్రముల యందు ఇవ్వబడిన భోగట్టాల ననుసరించి పెట్టుబడికీ నికరోత్పత్తికీ మధ్యవున్న దామాషా ఈక్రింది విధంగావుంది.

దామాషాలో హెచ్చుమార్పులు

| | నూలిపరిశ్రమ | సిమెంటు | జలవిద్యుచ్ఛక్తి |
|---|---|---|---|
| 1937 | 2.13 | 3.12 | 9.19 |
| 1938 | 2.62 | 2.11 | 7.80 |
| 1939 | 3.73 | 2.53 | 8.23 |

50. హిందూదేశంలో కావలసినంత మంది కార్మికులున్నారు. పెట్టుబడి శక్తులు తక్కువగా వున్నవి. గనుక ఈ ప్లాను అమలులో పెట్టబడే కాలంలో భూమి భవనములతో పాటు పెట్టుబడికినీ నికరోత్పత్తికినీ మధ్య నిష్పత్తి అట్టే ఎక్కువగావుండనివిధంగా పరిశ్రమలను మళ్ళా నిర్ధారణం చెయ్యాలి. ఈ వుద్దేశాన్ని కొంతవరకు దృష్టిలో పెట్టుకొనే చిన్న పరిశ్రమలకూ, కుటీర పరిశ్రమలకూ, భావిభారత పారిశ్రామిక నిర్మాణంలో మేము కొంత స్థానమిచ్చాము. పెట్టుబడికినీ, నికరోత్పత్తికినీ మధ్యనున్న నిష్పత్తి 2.4 వుంటాలనుకోండి. ఇతర దేశాలతో పోల్చి చూచుకుంటే ఇది చాల తక్కువ దామాషాయే. 2240కోట్ల రూపాయల నికరోత్పత్తి పరిశ్రమలనుండి రావాలంటే 4,150 కోట్ల పెట్టుబడి మనం పెట్టాలన్నమాట. రైల్వేలూ

తక్కువదామాషా

ఇతర రవాణా మార్గాలూ కాక మిగిలిన పరిశ్రమల్లో పెట్ట బడిన పెట్టుబడి యుద్ధమునకు పూర్వము 700 కోట్ల రూపాయ లని అంచనా వేయబడింది.

51. ఈ ప్రణాళికలో 130% వ్యవసాయాభివృద్ధి జర గాలని మేము సూచించాము. బుద్ధిపూర్వకంగానే మేమీ యభివృద్ధిని ఇంత తక్కువగా వుంచాం. మన దేశంలోని వ్యవసాయంలో పండేవస్తువులు మన జనాభాలో భోజనానికి చాలినంతగా వుండాలి.

**వ్యవసాయాభివృద్ధి**

అంతేగాని మొదట్లోనే విదేశపు అంగళ్లకు ఎగుమతి చేయడా నికి సరిపడేంతగా వుండకూడదు. వ్యవసాయకాభివృద్ధియొక్క ఆదర్శము వుత్పత్తిని అభివృద్ధి చెయ్యటమే కాకుండా ప్రజానీ కముయొక్క తిండికి కావలసిన పంటల వుత్పత్తిని పెంచడమై వుండాలి. వివిధ సస్యములను పండించేభూముల పరిమితి తిరిగి మార్పుచేయబడాలి. నారా, తేయాకు, దూది, నూనెధా న్యాలూ, మొదలగు వాణిజ్య సస్యములను పండించేభూములు యుద్ధానంతర అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితుల కనుగుణ్యాము గా మార్చబడాలి. ఈ పంటలయొక్క భాగ్యరేఖలు దేశ వ్యాపారంమీద చాలవరకు ఆధారపడియున్నవి. అందువలన ఇవి దేశ ఆర్థిక జీవనమందు అనిత్య తత్వాన్ని ప్రవేశపెట్టినవి. పొట్టిపేపుల్ దూదివెయ్యటం మానివేసి లాంగ్ స్టేపుల్ దూదివేసి దూదితో తయారుచేయబడే వస్త్రాలను అభివృద్ధిచేసి దేశంలో నూనెనుత్పత్తిచేసే పరిశ్రమలను పెంచి మనకు పంటలను విదేశీ యంగళ్లమీద ఆధార పడకుండా చెయ్యవచ్చును. తిండికి పనికివచ్చే పంటల వుత్పత్తి ఎక్కువ కావాలి. ధాన్యాదులు, పప్పు, కాయగూరలు, పండ్లు, మొదలైనవి వుత్పత్తిచేసే

భూమి వైశాల్యమును మనం తీసుకొనే పుష్టికరమగు ఆహారావసరములనుబట్టి నిర్ణయింపబడాలి.

మేము సూచించే సంస్కరణలు

52. వ్యవసాయకోత్పత్తి పెరగాలంటే కొన్ని ప్రధానమైన సంస్కరణలు జరగాలి. సేద్యము చేయబడే భూ పరిమితి ఎంత వుండాలో అనే సమస్య సంస్కరింపబడాలి. ప్రస్తుతం గ్రామాలలో సగటున మూడు యకరములు మాత్రమే సేద్యము చేయబడే భూమి పరిమితిగా యున్నది. ఇది తునకలు తునకలుగా అక్కడక్కడా చెదరి యున్నది. సేద్యముచేయబడే భూముల పరిమాణం పెరిగినందువలన ఆభూమియంతయూ ఒకచోటనే వుండినందువలన కలిగే లాభాలు పరిమితములైనప్పటికీ మన వ్యవసాయము ఇతోధికంగా అభివృద్ధి కావాలంటే జరగవలసిన ప్రధాన సంస్కరణలలో ఇది ఒకటి. ఇది అమలులోనికి రావాలంటే అన్ని పద్ధతులకన్నా సమిష్టి వ్యవసాయ విధానమే వుత్తమమనీ మాకు తోచుచున్నది. ప్రస్తుతం అమలులోనున్న భూమిమీద సేద్యగాండ్ర హక్కులు తొలగించకుండా భూమి పరిమితిని ఇది పెంచుతుంది. ఈ సమిష్టి వ్యవసాయవిధానం అమలులోనికి రావాలంటే కొంత నిర్బంధం అవసరమనిపిస్తోంది.

గ్రామీణుల ఋణగ్రస్తత

53. వ్యవసాయదారుల ఋణభారాన్ని నిర్మూలించటం కూడా చాలా అవసరమైయున్నది. యుద్ధానికిపూర్వాల ఇట్టి ఋణము 1200 కోట్ల రూపాయలని అంచనా వేయబడింది. గత రెండు సంవత్సరాలనుండే ధరలు పెరగటంచేత ఈఋణం కొంత తగ్గివుంటుంది. రాజీ

మార్గాలతో దాన్నింకా తగ్గించటం సుసాధ్యమైన విషయమే. సహకార పరపతి సంఘముల ద్వారా ఈఋణము తీర్చబడాలి. దీర్ఘ వాయిదామీద అప్పుయిచ్చే పద్ధతిలో చక్కని నిర్మాణం కలిగిన పరపతిసంఘాలు స్థాపించబడాలి. ఇందుకోసం కావలసిన డబ్బును మేము మా పెట్టుబడిఖర్చు అంచనాలో చేర్చి వుండలేదు. ఎందువలననగా రైతుయొక్క ఋణము మరియొక వర్గముయొక్క నిల్వయై వుంటుంది. ఈనిల్వ పరపతిసంఘాలకు కావలసిన డబ్బుకై ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ వుపయోగపడుతుంది.

భూసారము పోవుట

54. సేద్యంచేయబడే భూమిపరిమితి గ్రామీణులఋణంతోపాటు ప్రధానమైనది మూడవసమస్య ఒకటివున్నది. ఇంతవరకు దాని ప్రాధాన్యాన్ని ఎవరూగుర్తించలేదు. మనవ్యవసాయం అభివృద్ధికావాలంటేదానియెడల శ్రద్ధతీసుకోవాలి. ఇదే నేలసారంపోవుట అనేసమస్య. ప్రతి సంవత్సరం వర్షములవల్ల భూమి వుపరిభాగమందలి విలువగల వస్తువులు పెద్ద మొత్తములుగా కొట్టుకొనిపోవుచున్నవి. అవి మరల తిరిగిరావు. ఈకాండ ఇలాగే జరిగితే లక్షలకొలది ఎకరముల భూమి ఎప్పటికీ సేద్యానికి పనికిరాకుండా పోవును. దీనిని విచారించాలంటే సేద్యార్హ్యములైన భూముల పైభాగములకు రక్షణవుండాలి. వివిధప్రదేశములకు అనుగుణ్యములైన సాధనములు అవలంబించబడాలి. నేలసారముపోకుండా వుండటానికీ ఇంకా ఇతర భూమిమరమ్మతులకూ 200 కోట్ల రూపాయలు పెట్టుబడికావాలి, ప్రతి సంవత్సరమూ 10 కోట్ల రూ. చర్వితచర్వణంగా ఖర్చవుతాయి.

55. భూమిపరిమాణం పెరిగి, [illegible], నేలసారము సురక్షితమైనతర్వాత భారతదేశంలో రెండుమార్గాలలో వ్యవసాయోత్పత్తి ఎక్కువౌతుంది. (1) సేద్యార్హమైన భూమిని పెంచటం. (2) ఎకరానికి వచ్చే వుత్పత్తిని పెంచటం లేక యీ రెంటిని కలుపుకవల్లనూ. బ్రిటిషు ఇండియాలో ప్రస్తుతం 100 కి 19 పాళ్ళు అనగా 94 మిలియన్ల యకరాలు సేద్యార్హమైయుండికూడా నిరుపయోగంగా వున్నవని తెలిసినవారు చెబుతున్నారు. ఇందులో కొంతభాగం సేద్యానికి పనికివస్తుందా అనేది అనుమానాస్పదమే. ఈసమస్య సమగ్రంగా పరిశీలింపబడాలి.

వుత్పత్తిని పెంచే మార్గాలు

56. యకరానికి పండే పంటను ఎక్కువచెయ్యటానికి చాలా అవకాశాలున్నాయి. ఈదిగువ నివ్వబడిన అంకెలు గమనింపదగినవి.

యకరానికి పండే పంట

1939-40 లో యకరానికి పండినపంట టన్నులలో

| | బియ్యము | గోధుమలు | పంచదార | ప్రత్తి |
|---|---|---|---|---|
| అమెరికా | 1.01 | 0.37 | 20.06 | 0.11 |
| కెనడా | — | 0.52 | — | — |
| ఆస్ట్రేలియా | — | 0.42 | — | — |
| జపాను | 1.61 | — | — | — |
| ఈజిప్టు | — | — | — | 0.23 |
| జావా | — | — | 54.91 | — |
| ఇండియా | 0.35 | 0.32 | 12.66 | 0.04 |

57. నీటి పారుదల సౌకర్యాలు, వుత్తమమైన పంటల మార్పిడి విధానం, మంచిరకపు విత్తులూ ఎరువూ, మంచిరకపు వ్యవసాయపు పనిముట్లనూ వుపయోగించుటవల్ల ఎకరంకు పండేపంటను ఎక్కువ చెయ్యవచ్చును.

నీటిపారుదల

1938-39 లో బ్రిటిష్ ఇండియాలో సేద్యమైన భూమి మొత్తపు వైశాల్యం 209 మిలియన్ల యకరాలు. దీనిలో 54 మిలియన్ల యకరాలకు మాత్రమే నీటిపారుదల జరిగింది. దానిలో 28 మి. య. కాలవలద్వారానూ, 6 మి. య. చెరువుల ద్వారానూ, 13 మి. బావులద్వారానూ, 7 మి. య. ఇతరమార్గములద్వారాను నీటి పారుదలను పొందినవి. పంట ఎక్కువ పండాలంటే నీటిపారుదలయ్యే నీటియొక్క వైశాల్యం పెరగటం అవసరం. అన్నివిధాలా 200% భూమి ఇరిగేషను సౌకర్యం పొందాలి. ప్రస్తుతమున్న కాలవలమీద 1938-39 లో 153 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టబడినది. ప్రతి సంవత్సరం మరమ్మతు ఖర్చులు 5 కోట్ల రూపాయలు అవుచున్నవి. ఈలెక్క ప్రకారం అదనపు కాల్వల నిర్మాణంకోసం 306 కోట్ల రూపాయలు ఖర్చవుతవి. వీటి మరమ్మతుకి సం||నికి 10 కోట్ల రూపాయలకు మించకుండా కావాలి. నూతన కాలవల నిర్మాణంలో డాముల నిర్మాణంకూడా ఇమిడియున్నది. అందువలన కాలవల నిర్మాణానికయ్యేఖర్చు 400 కోట్ల రూపాయల వరకూ పెరుగుతుందని మనము భావించవచ్చును. నూతన కాలవలను నిర్మించుటలో వాటి నీటినుండి విద్యుచ్ఛక్తిని మనం తియ్యవచ్చుననే అంశమును మర్చిపోకూడదు. మరి 48 మి. య. లను తడుపుటకు చెరువులూ బావులూ నిర్మించాలంటే వుజ్జాయిం

…గా 60 కోట్లు రూపాయలు అవుతవి. వీటి మరమ్మతుల కయ్యే ఖర్చు చాల తక్కువగా వుంటుంది.

ఆదర్శప్రాయమగు భూములు

58. అధికవృద్ధికరమైన సేద్యపు పద్ధతులు ప్రజలందరకూ తెలియాలంటేనూ, పశుపోషణ జరగాలంటేనూ ఆదర్శ ప్రాయములగు సేద్యార్హ ప్రాంతములు విరివిగా వుండాలి. 10 గ్రామాలకు ఒక ఫారం చొప్పున మన దేశానికంతటికి 65,000 ఫారము లవసరము. రైతులకు ప్రత్యేక వ్యవసాయ పద్ధతులను నేర్పటమే కాకుండా మంచి విత్తనములనూ, ఎరువులనూ, వ్యవసాయ పనిముట్లనూ, ఎడ్లనూ ఈఫారములు సప్లయి చెయ్యాలి. పంట ఎక్కువ పండాలంటే కృత్రిమమైనవీ సహజమైనవీ ఎరువులు చాలా కావాలి. ఈ ఆదర్శ వ్యవసాయ ప్రాంతములు రైతులకు వాటి వుపయోగాన్ని గురించి సరిగా బోధించాలి. వీటిలో ఒక్కొక్క పశువైద్యశాలకూడా వుండాలి. ఒక్కొక్క ఫారముకు అయ్యే ఖర్చు 50 వేల రూపాయలుగా అంచనా వెయ్యవచ్చును. పెట్టుబడికింద 30 వేలు, నిర్వహణ ఖర్చులకింద 20 వేలూ.

నిర్వహణకు కావలసిన పెట్టుబడి

59. పై మొత్తములతోపాటు వ్యవసాయదారులకు ఆర్థికంగా సహాయం చెయ్యటానికి కొంత పెట్టుబడి కావాలి. దీనికై 250 కోట్ల రూపాయలు సరిపోతవని మేము అంచనా వేస్తున్నాం. ఈడబ్బు అధికోత్పత్తికి ఆర్థికంగా సహాయభూతంగా వుంటుంది.

వ్యవసాయానికి కావలసిన పెట్టుబడి

60. మన లక్ష్యానుసారం వ్యవసాయోత్పత్తి పెరగాలంటే కావలసిన పెట్టుబడి ఈ దిగువ చూపించబడింది.

| రూపాయలు కోట్లలో | ఒకసారి అయ్యేఖర్చు | తిరిగి తిరిగి అయ్యేఖర్చు |
|---|---|---|
| నేలసారం పోకుండా వుండడానికి | 200 | 10 |
| నిర్వహణకు పెట్టుబడి | — | 250 |
| నీటి పారుదల, కాల్వలు, నూతులు | 400 | 10 |
| ఆదర్శప్రాయమగు వ్యవసాయ కేంద్రాలు | 195 | 130 |
| మొత్తం | 845 | 400 |

రవాణా రహదారీ సౌకర్యాలు

61. లోగడ పేరాలలో సూచించినట్లుగా పారిశ్రామికోత్పత్తులు పెరిగినట్లయితే దేశంలోపల ఈ వస్తువుల రవాణా ఎక్కువౌతుంది. వర్తకమునందునా, సర్వీసుల వలనా వచ్చే నికరాదాయపు పెరుగుదల 200% లని అంచనా వేస్తున్నాం. దేశాంతర వ్యాపారం పెరుగుతుంది. ఇందువలన రైల్వేలూ, రస్తాలూ, నౌకలూ అభివృద్ధి కావాలి. వీటన్నిటిలోనూ భారతదేశం చాలా వెనుకబడి యున్నది. భారతదేశముయొక్క వైశాల్యము 1,58,000 చ. మైళ్ళు దానిలో 41,000 మైళ్ళు మాత్రమే రైలుమార్గాలు వున్నవి. రష్యాను మినహాయిస్తే యూరపు వైశాల్యం 1,660,000 చ. మై. దీనిలో 190.000 మైళ్ళ రైలుమార్గములున్నవి. బ్రిటిషు ఇండియాలో 100 చ. మై. కు 35 మై. చొప్పున

[illegible] అమెరికాలో [illegible] 100. ఇంగ్లండులో 200. [illegible] మనదేశంలో రైలు మార్గాలే [illegible] అధికంగా [illegible]చినవి. ముందుముందు [illegible] అభివృద్ధి కావాలి. [illegible] 41,000 మైళ్ళ రైలుమార్గాలు 300,000 మైళ్ల రోడ్లు [illegible] పెట్టుకోవాలి. బ్రిటిషు ఇండియాలో [illegible] రైలుమార్గాలు 50% పెరగాలి. రోడ్లు 100% [illegible]. [illegible] అభివృద్ధి అవ్వాలంటే చినచిన్న [illegible] అభివృద్ధి చెయ్యాలి. ఇవి మనదేశము [illegible] విస్తరించియున్నవి. వాటిల్లో [illegible] గల సదుపాయాలు కూడా కలుగచెయ్యాలి.

62. 1941-42లో రైలుమార్గాలు 41,000 మైళ్ళమా[illegible] విస్తరించియున్నవి. [illegible] మొత్తపు పెట్టుబడి 848కోట్ల రూపాయలై యున్నది. అవసరంగా మనం [illegible] 21,000 మైళ్ళ క్రొత్త రైలు మార్గాలకు 424 కోట్ల రూపాయలవుతుంది. 2½ [illegible] దాని [illegible] 9 కోట్లు అవుతాయి.

రైలుమార్గాలు

63. [illegible] బ్రిటిషు ఇండియాలోని రోడ్లపొడవు [illegible],000 మైళ్ళు. [illegible] 74,000 ల మైళ్ళు కంకర రోడ్లు. 226,000 మైళ్ళు కంకర లేవు. 15 సంవత్సరాలలో ఈరోడ్ల [illegible] చెయ్యాలి. గ్రామ రస్తాలు [illegible] రస్తాలు బాగుపరచబడాలి. ముఖ్యమైన

రోడ్లు

గ్రామములన్నీ ప్రధాన రస్తాలతో కలపబడివుండాలి. 1000 జనాభావున్న ఏ గ్రామంకూడా ప్రధానరస్తాలకు మైలుగాని. లేక అరమైలుకన్నా ఎక్కువ దూరంగా వుండకూడదు. ఈ రస్తాల అభివృద్ధితోపాటు ఎడ్లబండికి న్యూమాటిక్ టైర్లను ప్రయోగించాలి. అందువలన రోడ్డుమరమ్మతుకయ్యే ఖర్చు చాల తగ్గుతుంది. గ్రామప్రాంతాలలో ఎడ్లబండ్లే ఇకకూడా ప్రధానమైన రహదారి సాధనంగా వుంటుంది. గ్రామాల్లో పెద్దగా రహదారి సమర్ధం వుండదు గనుక ప్రధానరస్తాలతో వాటిని కలిపే రోడ్లు మామూలు కంకరరోడ్లువుంటే చాలు. అలాంటి రోడ్లమీద ఎడ్లబళ్ళకు న్యూమాటిక్ టైర్లు ప్రయోగించితే బాగుంటుంది. 61 అ. వెడల్పున్న కంకరరోడ్డుకు మైలుకు సగటున పదివేలరూపాయలు ఖర్చవుతుంది. ఈలెక్కన 3 లక్షల మైళ్ల అదనపు రోడ్లను నిర్మించాలంటే 300 కోట్లు రూపాయలవుతుంది. వీటి పోషణకయ్యే ఖర్చు 25 కోట్ల రూపాయలు.

64. అదనపు రోడ్లు నిర్మించటమే కాకుండా 2 లక్షల 26 వేల మైళ్ళ మట్టిరోడ్లకు కంకర వేయటం కూడా

ఇప్పుడున్నరోడ్ల పునర్నిర్మాణము

చాలా అవసరం. ఈరోడ్ల పునర్నిర్మాణానికి మైలుకు 5 వేల రూపాయలవుతుందనుకుంటే మొత్తము 113 కోట్ల రూపాయలవుతుంది. వీటి పోషణకయ్యే ఖర్చు ప్రస్తుతమయ్యే దానికన్నా చాల తక్కువగా వుంటుంది.

65. బొంబాయి, కలకత్తా, మద్రాసు, కరాచీలు తప్ప భారత దేశంలో చాల తక్కువ రేవులున్నాయి. ఇటీవల

నౌకలు

కొన్ని స్వదేశ సంస్థానాలలో కొన్ని చిన్న రేవులు నిర్మించ బడినవి. కాని ఇంకా నౌకలకు సరిపడ

రేవుల విషయంలో రేవు పరిశ్రమల్లో మన రవాణాకి అభివృద్ధి కాలాలనుబట్టి చిన్న చిన్న ఓడలు వచ్చేటే సౌకర్యాలను ఏర్పాటు చేయాలి. దీనికై 50 కోట్ల రూపాయలని అంచనా వేయబడుతున్నది. 10 ఏండ్ల పాటి పోషణకు ఖర్చు సంవత్సరానికి 5 కోట్ల రూపాయలవుతుంది.

66. రైలు మార్గమూ, రోడ్డు మార్గమూ, రేవులూ రవాణాకి సాధనాల అభివృద్ధి చెయ్యటానికి కయ్యే ఖర్చు ఈ క్రింద చూపించబడినది.

కయ్యేఖర్చు

| రూపాయలు కోట్లలో | ఒకేసారి అయ్యే ఖర్చు | తిరిగి తిరిగి అయ్యేఖర్చు |
|---|---|---|
| రైలు మార్గాలు | 434 | 9 |
| రోడ్లు—నూతన నిర్మాణం | 300 | 35 |
| రోడ్లు—పునర్నిర్మాణము | 113 | — |
| రేవులు | 50 | 5 |
| | 897 | 49 |

67. సమగ్రమైన ఆర్థిక ప్రణాళికను అమలులో పెట్టు టప్పుడు ప్రజలయొక్క హృదయపూర్వక సహకారము చాల అవసరము. ప్రజానీకము చదవనూ వ్రాయ గలిగినప్పుడే యిది సాధ్యమౌతుంది. ఈ ప్లానులోని అంతరార్థమును వారు గ్రహించగలిగినపుడే వారు సహకారము యివ్వగలరు. వ్యవసాయములోనూ, పరి

ప్రజాసహాకారము

శ్రమల్లోనూ, వాణిజ్యము పరిపాలనాశాఖలలోనూ శిక్షణ పొందిన అధిక సంఖ్యాకులగు వారున్నప్పుడే ఇట్టి ప్లాను కొనసాగించబడుతుంది. సబబైన జీవన ప్రమాణానికి ప్రాథమికవిద్య చాలఅవసరం. సార్జెంటువిధానం ప్రకారం ఒక్క బ్రిటిష్ ఇండియాలోనే 18 లక్షల మంది ఉపాధ్యాయులు కావాలి. సరియగు వైద్యసహాయానికి ఎంతోమంది డాక్టర్లూ, నర్సులూ అవసరం. ఖనిజములు, జలవిద్యుచ్ఛక్తి, భూసారము మొదలైన విషయాలను మనం సరిగా పరిశీలించలేదు. గనుక అవి ఎంతెంత మొత్తములో వున్నదీ వాటిగుణము అదివున్న తావునుగూర్చి దీర్ఘముగ పరిశోధనములు జరపవలసియున్నది. ఇట్లు పరిశోధనలు జరుపుటకు ఎన్నో పరిశోధనాగారములు అవసరం. ఇట్టి పెద్దమొత్తపు ఆర్థిక ప్రణాళిక అమలులోకి రావాలంటే ఎంతమంది మనుష్యులు కావాలో ఈదిగువ ప్రకటనవలన తెలుస్తుంది. ఇది 1935 సం॥పు సోవియట్ రష్యా స్థితినిగూర్చి తెలుపుతుంది. సోవియట్ ఆర్థిక నిర్మాణం యొక్క నిర్వాహకుల సంఖ్య.

| | |
|---|---|
| పరిపాలకులు | 456,000 |
| ప్రభుత్వ పరిశ్రమ నిర్వాహకులు | 350,000 |
| సమిష్టి వ్యవసాయ కేంద్రములయొక్కయు, ప్రభుత్వము యొక్కయు నిర్వాహకులు | [illegible] |
| ఇతరులు | 369,000 |
| ఇంజనీర్లు, సిల్పులు | 330,000 |
| టెక్నిషియన్లు | [illegible] |

| | |
|---|---|
| సూపర్వైజర్లు, పరిశోధకులు | 1049,000 |
| అకౌంటెంట్లు, ఆర్థిక శాస్త్రజ్ఞులు, లెక్కగాళ్లు | 2439,000 |
| ఇతరులు | 3116,000 |
| మొత్తము: విద్యా మేధావులు | 9,591,000 |
| మొత్తము: సోవియట్ జనాభా | 170,000,000 |

**విద్యా కార్యక్రమము** ౬౮. ప్రజానీకము విద్యావంతమై తగినంతమంది చదువుకొన్న పనివారలు, సుశిక్షితులగు సాంకేతిక శాస్త్ర ప్రవీణులు లభ్యమవ్వాలంటే ఒక సమగ్రమగు విద్యాకార్యక్రమం అవసరం. అది ఈ క్రింది వానితో కూడివుండాలి.

ప్రాథమిక విద్య
ప్రయోజన విద్య
సెకండరీ విద్య, వృత్తివిద్య
విశ్వ విద్యాలయ విద్య
శాస్త్రీయ విద్య, పరిశోధన

**ప్రయోజనవిద్య** 69. అందరికీ ప్రాథమిక విద్యాబోధ చెయ్యాలంటేనూ ప్రయోజనవిద్యా ప్రచారానికి అయ్యేఖర్చు మేము లోగడ 32 వ పరిచ్ఛేదములోనే సూచించాము. ఆపరిచ్ఛేదములో సూచించబడిన కనీసపు విధానముకన్న గురుతరమైన విధానాన్ని ప్రయోజన విద్యావిషయం సూచించబడటం అవసరం. ప్రభుత్వ యంత్రమందలి

ప్రతి సభ్యుడు చక్కని పౌరుడుగా తయారై ప్రజాస్వామ్య ఆదర్శం అమలులోనికి వచ్చేరీతిగా ప్రయోజన విద్యా విధానం విస్తరింపబడాలి. చదువుట వ్రాయుట గణితమేకాక వృత్తివిద్య, విజ్ఞానబోధ ప్రయోజన విద్యావిధానంలో ఇమిడి వుండాలి. దానికయ్యే ఖర్చు ప్రతి ప్రయోజనునకు సగటున 2 రెండు రూపాయలు. మన దేశానికంతటికీ మొత్తం 33 కోట్లవుతుందని మేము అంచనావేస్తున్నాం. 32 పరిచ్ఛేదములో సూచించిన దానితోపాటు మొత్తం ప్రయోజనవిద్యకయ్యేఖర్చు 99 కోట్లు.

70. సెకండరీ విద్యను రెండు భాగములుగా విభజించ వలెను. (1) మిడిల్ స్కూలు చదువు (2) హైస్కూలు చదువు, మిడిల్ స్కూలు చదువు. ప్రాథమికవిద్య

సెకండరీ విద్య

అత్యంత ప్రధానమైనది. మన బాలురను ప్రాథమిక దశకు పైనవుండే చదువు చెప్పిస్తేనేగాని మన గ్రామ జీవితం బాగుపడదు. గ్రామీణులు సమ్యగ్భావములకు తలలూపరు. మన బాల బాలికలు తాము మానవ సంఘమునకు ఆర్థికంగా మరి యితర విధాల చాలాఅవసరం అనేభావమును గుర్తించువరకు చదువు నేర్పించ బడాలి. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సరైన పౌరులుగా తయారవాలంటే వారికి మూడు సంవత్సరాలు మాధ్యమికవిద్య నేర్పింప బడాలి. ప్రాథమిక పాఠశాలలలో అయ్యేఖర్చులో మాధ్యమిక పాఠశాలలకయ్యే ఖర్చు సగం. వున్నత పాఠశాలలు పెద్ద గ్రామాలలోనూ పట్నాలలోనూ వుంటవి, గనుక పట్నాలలో భవన నిర్మాణానికయ్యే

ఖర్చు పోగా— ఈ పాఠశాలా విద్యార్థికయ్యే ఖర్చుకూడా తగ్గిపోతుంది. గ్రామీణ ప్రాంతాల బాలుర : ఒక బాలునకు చొ||న ఉన్నత విద్యాలాభం కలగగలదని నా జ్ఞాపన సూచిస్తున్నాము. ఈ ఏర్పాటు ప్రకారం ఉన్నత విద్య నభ్యసించే బాలుర సంఖ్య 10 మిలియన్లు అవుతుంది. కొంతవరకీ విద్యకు ఏటేటా అయ్యే ఖర్చును యుద్ధానికి పూర్వం ఉన్నత పాఠశాలల్లోనూ, మాధ్యమిక పాఠశాలల్లోనూ సగటున ఒక్కొక్క విద్యార్థికయ్యే ఖర్చునను సరించి అంచనావేయ వచ్చును. ఉన్నత మాధ్యమిక విద్యకయ్యే మొత్తపు ఖర్చు ఈ క్రింది రీతిగా వుంటుంది.

| | |
|---|---|
| గ్రామాల్లోని మాధ్యమిక పాఠశాలలు | |
| భవంతులు, సామగ్రి | రు. 34 కోట్లు |
| గ్రామాల్లోని మాధ్యమిక పాఠశాల విద్యార్థులు | 2 కో. 20 ల. |
| సం\|\|నికి విద్యార్థికి సగటు ఖర్చు | రు 22 |
| గ్రామాల్లోకి మాధ్యమిక విద్యకయ్యే ఖర్చు | రు. 49 కోట్లు |
| పట్నాలలోని మాధ్యమిక పాఠశాలలు— | |
| భవంతులు సామగ్రి | రు. 11 కోట్లు |
| పట్నాలలోని మాధ్యమిక పాఠశాలా విద్యార్థులు | 3.3 లక్షలు |
| సం\|\|నికి విద్యార్థికయ్యే సగటు ఖర్చు | రూ 31 |
| పట్నాలలో మాధ్యమిక విద్యకయ్యే ఖర్చు | రు. 10 కోట్లు |
| ఉన్నత పాఠశాలలు-భవంతులు, సామగ్రి | రు. 33 కోట్లు |
| హైస్కూలు విద్యార్థులు | 1 కోటి |
| ప్రతి విద్యార్థికి సం\|\|నికి సగటుఖర్చు | రు. 64 |
| ఉన్నత విద్యఖర్చు | రు. 64 కోట్లు |

మాధ్యమిక వున్నతపాఠశాల భవనములను
సరియైన స్థితిలో వుంచుటకు అయ్యేఖర్చు
మొత్తము పెట్టుబడిమీద $7\frac{1}{2}$% చొ॥న రు. 6 కోట్లు

71. వృత్తి విద్యకూ, విశ్వకళాపరిషత్తు విద్యకూ, శాస్త్రీయవిద్యకు, పరిశోధనలకు అయ్యేఖర్చు విషయంలో మనకు విశ్వకళాపరిషత్తువిద్యా, సరైన లెక్కలులభ్యమగుట లేదు. కనుక వృత్తివిద్యా మొత్తం సం॥ జాతీయాదాయంలో 200 వ వంతు ఈఖర్చుకింద తీసెయ్యాలని మేము సూచిస్తున్నాం. ఈప్లాను అమలు పెట్టబడిన మొదటి సం॥లో ఇందుకై 60 కోట్ల రూపాయలౌతుంది. ఆఖరి సం॥లో 30 కోట్ల రూపాయలౌతవి. ఇంగ్లండులో శాస్త్రీయ విద్యకూ పరిశోధనకూ జాతీయాదాయంలో వెయ్యోవంతు ఖర్చువుతూవుంది. అమెరికాలో వెయ్యింటికి 6 వ వంతు అవుతూవుంది. సోవియట్ రష్యాలో 100 వ వంతు అవుతూవుంది. మొత్తము మన జాతీయవిద్యకయ్యే ఖర్చు ఈ క్రిందివిధంగా వుంటుంది.

| రూపాయలు కోట్లలో | ఒకేసారి అయ్యేఖర్చు | ఏటేటా అయ్యేకర్చు |
|---|---|---|
| ప్రాథమిక విద్య | 86 | 88 |
| వయోజన విద్య | 99 | — |
| సెకండరీ విద్య | 82 | 129 |
| విశ్వవిద్యాలయ విద్య. | | |
| శాస్త్రీయ విద్యా, పరిశోధన— సగటున | | 20 |
| | 267 | 237 |

ప్రజారోగ్యం

72. ప్రజారోగ్యానికయ్యే ఖర్చు 28 వ పేరాలో సూచించాము. పంచదశ వర్షప్రణాళికలో ఇంతకన్న ఎక్కువ అవసరం లేదు.

73. విద్యకూ, ప్రజారోగ్యానికీ అయ్యేఖర్చును అంచనా వేసేటప్పుడు మేము జనాభా పెరుగుదలను లెక్కలో తీసుకోలేము. విద్యకూ, ప్రజారోగ్యానికీ ఇదివరకే ఖర్చు చెయ్యబడిన మొత్తాన్ని కూడా మేము ఈలెక్కలో తీసుకోలేము. గనుక ఈ మొత్తము జనాభా పెరుగుదలవల్ల అయ్యే అదనపు ఖర్చుకు సరిసమానంగా వుండి సరిపోతుందని మేము భావిస్తున్నాం.

జనాభా పెరుగుదల

అదనపు గృహనిర్మాణానికయ్యే ఖర్చు

74. 15 వ పేరాలో మేము సూచించిన విధంగా పెరిగిన జనాభాకు కావలసిన గృహనిర్మాణానికయ్యే ఖర్చును కూడా లోగడే వేశాము. ఈప్లాను అమలు పెట్టబడే కాలంలో పెరిగిన జనాభాకు కావలసిన గృహనిర్మాణానికయ్యే ఖర్చును మనం లెక్కవెయ్యాలి. ఇందుకై 800 కోట్ల రూపాయలు పెట్టుబడి సరిపోతుంది. ప్రస్తుతం అమలులోవున్న ఇళ్ళను మన ఆదర్శం ప్రకారం పునర్నిర్మాణం చెయ్యటానికీ అదనపు జనాభాకు కొత్తయిళ్ళను కట్టటానికీ మొత్తము అయ్యేఖర్చు 2,200 కోట్లరూపాయలు. ఈపెట్టుబడిమీద 100కి 7½రు||చొ|| ఇళ్ళ మరమ్మత్తుకయ్యే ఖర్చు 318 కోట్ల రూపాయలు.

75. అనిర్దిష్టమైన ఖర్చు 200 కోట్ల రూపాయలని మనం అంచనా వెయ్యొచ్చును. ఈశీర్షిక క్రింద పోషణఖర్చులను చూపించే అంకెలను మేము ప్రత్యేకంగా వెయ్యలేదు.

కలగూరగంప ఖర్చు

76. ఈ ప్లానుకయ్యే మొత్తపు ఖర్చును దిగువ సంగ్రహంగా వివరిస్తున్నాం.

ఖర్చుయొక్క విభజన

| రూపాయలు కోట్లలో | ఒకేసారి అయ్యేఖర్చు | ఏటేటా అయ్యేఖర్చు |
|---|---|---|
| పరిశ్రమలు | 4,480 | — |
| వ్యవసాయము | 845 | 400 |
| రహదారీ | 897 | 49 |
| విద్య | 267 | 237 |
| ఆరోగ్యము | 281 | 185 |
| గృహం నిర్మాణము | 2,200 | 318 |
| కలగూరగంప | 200 | — |
| | 9,170 | 1,189 |

77. ఈఅధ్యాయమంతటిలోనూ మేము ఒకేసారిఅయ్యే ఖర్చును, తిరిగిఅయ్యే ఖర్చునూ ప్రత్యేకంగా సూచించాము. మొత్తము పెట్టుబడి ఏవిధంగా ఖర్చవుతుందా అనేవిషయాన్ని చూస్తానికే మేమీా

కావలసిన మొత్తపు పెట్టుబడి

నిర్ణయించారు. ఏటేటా అయ్యేఖర్చు వాస్తవంగా నిర్వహణాకయ్యే ఖర్చుకాదే. కనుక అది ఒకేసారి అయ్యే ఖర్చులో కలపాలి. రూపాయి విలువ తగ్గినా ఒకదాని స్థానే మరి కొంకటి వుంచినా వీటికయ్యే ఖర్చు ఏటేటా అయ్యే ఖర్చు నుంచి మినహాయిస్తుంది. ఈ లెక్కప్రకారం మా ప్లాను అమలు లోనికి రావాలంటే మొత్తము అయ్యే ఖర్చు 10,000 కోట్ల రూపాయలు. అది ఈ క్రింది విధంగా వుంటుంది.

రూపాయలు కోట్లలో

| | |
|---|---|
| పరిశ్రమలు | 4,480 |
| వ్యవసాయము | 1,240 |
| రహదారి | 940 |
| విద్య | 490 |
| ఆరోగ్యము | 450 |
| గృహనిర్మాణం | 2,200 |
| కలగూరగంప | 200 |
| మొత్తం | 10,000 |

—(•)—

IV

# పెట్టుబడి ధనం వచ్చే మార్గాలు

పెట్టుబడి ధనం వచ్చే మార్గాలు

78. ప్లానుకు కావలసిన డబ్బు వచ్చే మార్గాన్వేషణలో మనం ఒకసున్నితమైన తారతమ్యాన్ని గమనించాలి. బైటనుంచి వచ్చే డబ్బు, దేశంలోనుంచి వచ్చే డబ్బుకు గల తేడాలను గమనించాలి. విదేశముల నుండి వస్తువులను, ఉద్యోగస్తులను దిగుమతి చేసుకున్నందుకు చెల్లించవలసిన డబ్బు బైట డబ్బు. దేశంలోని నైసర్గిక సంపదలను జయప్రదంగా ప్రయోగించటానికి కావలసినది దేశంలోని డబ్బు. ప్లాను అమలు పెట్టబడే మొదటి సంవత్సరాలలో మన దేశము యంత్రముల కొరకూ సాంకేతిక ప్రవీణుల కొరకూ పూర్తిగా విదేశాలమీద ఆధారపడి ఉంటుంది. ఈ యంత్రములూ, సాంకేతిక ప్రవీణులూ, ప్రాతిపదిక పరిశ్రమలు, ఇతర పరిశ్రమల స్థాపనకూ చాలా అవసరం. మన ప్లాను అమలులో పెట్టబడినకొద్దీ వీటికోసం మనం విదేశాలమీద ఆధారపడటం క్రమంగా తగ్గుతుంది. యంత్రములనూ, సాంకేతికప్రవీణులనూ దిగుమతి చేసుకోటానికి ఎంతో డబ్బు అవసరం. ఈ బాహ్యద్రవ్యమును ఎలా సంపాదించాలా అనేది చాలా ముఖ్యమైన సమస్య. మనకు కావలసిన ఆంతరంగిక ద్రవ్య సంపాదనకూడా కష్టసాధ్యమైనదే. కాని ఒక నిర్ణీత ఆర్థిక ప్రణాళిక అమలు పెట్టబడేటప్పుడు ఈ కష్టములు అంత దుస్సా

ధ్యములు కావు. మనకు అందుబాటులో వుండే బాహ్యాంతర ద్రవ్యాధారములు ఈ క్రింది విధంగా వుంటవి.

బాహ్య ద్రవ్యము :-

దేశంలో నిల్వయున్న ద్రవ్యం ముఖ్యంగా బంగారం. ఇంగ్లండు మనకు స్వల్ప వాయిదా మీద యివ్వవలసిన బాకీలు. రిజర్వు బ్యాంకులో వున్న స్టెర్లింగు నిల్వలు. మనకు అనుకూలంగా వున్న వాణిజ్యపు వ్యత్యాసాలు. విదేశముల నుండి అప్పు తీసుకొనుట.

ఆంతరంగిక ద్రవ్యం :-

ప్రజల నిలవలు. ప్రభుత్వం యొక్క ప్రతిష్టను ఆధారం చేసుకొని కరెన్సీని పెంచుట.

79. ఇటీవల విదేశాలకుఎగుమతియైన బంగారాన్ని దాచబడిన డబ్బు మినహాయించి మన దేశంలో దాచబడిన డబ్బు వెయ్యికోట్ల రూపాయలై వుంటుంది. ఇందులో కొంత భాగం మనపెట్టుబడికి వినియోగపడాలి. మేము నివేదిక ప్రారంభంలో సూచించినట్లు ప్రజావిశ్వాసమున్న జాతీయ ప్రభుత్వము స్థాపించబడి నట్లయితే ప్రజలు తాముదాచుకొన్న డబ్బు మన ప్లానుకు కావలసిన పెట్టుబడికిగాను యిస్తారు. ఈ రీతిగా మనకు చేకూరే డబ్బు 300కోట్ల రూపాయలని మనం అంచనా వేయ వచ్చును.

80. ప్రస్తుతము రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలో

స్టెర్లింగుల నిల్వలు

వున్న స్టెర్లింగు నిల్వలు మొత్తం 800 కోట్ల రూపాయలు. ఈ యుద్ధం ఇంకా ఒకటి రెండు సంవత్సరాలువుండి ప్రభుత్వం మనదేశంలోని సరకులను ఈవిధంగానే కొంటూవుంటే ఈ మొత్తము వెయ్యి కోట్ల రూపాయలౌతుంది. ప్లాను ప్రారంభంలో మనకు కావలసిన యంత్ర పరికరాలను దిగుమతి చేసుకొటానికి ఈ మొత్తమును మనం వినియోగించ వచ్చును.

81. దేశంలో ప్రజలకు కావలసినంత వరకే మనం

వర్తకపు చేలన్సు

వ్యవసాయికోత్పత్తి చేస్తాము. కనుక భవిష్యత్తులో మన ఎగుమతి వ్యాపారం తగ్గవచ్చు. పంటలతోపాటు వాడుకవస్తువుల వుత్పత్తికూడా పెరుగుతుంది. కనుక మన దిగుమతలుకూడా తగ్గుతాయి. కనుక సం॥ సికే మనకీ విధంగా అంతర్జాతీయ వర్తకంలో 40 కోట్ల రూపాయలు మిగులుతవి. స్టెర్లింగు రుణాన్ని ఈదేశానికి పంపించారు కనుక అది మనకు బాహ్యద్రవ్యంగా వుపయోగపడుతుంది. ఈమార్గం ద్వారా మనకు 15 సం॥ లోనూ 600 కోట్ల రూపాయలు లభ్యమవుతవి.

82. విదేశములందలి డబ్బు అంగళ్లలో భారతదేశపు

విదేశములనుండి రుణము

ప్రతిష్ట ఇనుమడించి వున్నది కనుక ఇక్కడి నుంచి మనం అప్పుతీసుకోవచ్చు. ముఖ్యంగా అమెరికానుండి మనం రుణం చెయ్యవచ్చును. విదేశీయుల రాజకీయ ప్రభావంగానీ, పెట్టుబడిదారుల జోక్యం

కాని కేవలం సామ్యంకేమ అల్పాంశాలో కూడా మనం చెయ్యవచ్చు. భారత దేశంలో మరం నోట్ల చలామణిని పెంచినప్పటికి ఏ దేశపు నిధిని వీసులవరు మన ప్రతిష్ట ఏమాత్రమూ తగ్గదు. ఎందుచేతననగా ఈ డబ్బును మన ఆర్థిక జీవనానికి విస్తరింప చేసుకోడానికి వ్యయయోగించుతున్నాము. గనుక ప్రాథమిక పరిశ్రమలను స్థాపించటంవల్లనూ, చిన్న తరహా పరిశ్రమలను యంత్రములు, కర్మాగారములు సాంకేతిక శాస్త్రజ్ఞులకు ఖర్చు పెట్టటం చేతనూ బాహ్యద్రవ్యం మీద ఆధారపడవలసిన అవసరం చాలవరకు తగ్గిపోతుంది. ఈ ప్లాను అమలులోనికి వచ్చిన కొద్దీ మన దేశ పరిశ్రమల్లనుండియే భారీ యంత్రాలనీ ఇతర పరికరాలనీ మనం ఉత్పత్తి చేసుకోగలము. విదేశాలనుండి మనం ఋణంగా తీసుకోవలసిన మొత్తం 700 కోట్ల రూపాయలని మనం అంచనా వెయ్యవచ్చును.

**విదేశాలలోని నిల్వలు.**

౮౨. మన జాతీయాదాయం పెరిగినకొద్దీ దేశంలోని నిల్వలు ఎక్కువౌతాయి. జాతీయాదాయానికీ నిల్వలకూ మధ్యవున్న శాతసంబంధం ఇతర దేశాలలో ఈ క్రింది రీతిగా వున్నది.

| | ఇంగ్లండు | అమెరికా | జర్మనీ | జపాను | రష్యా |
|---|---|---|---|---|---|
| 1900-10 | 12.2 | 14.3 | 19.1 | — | 8.2 |
| 1919-24 | 8.1 | 12.2 | — | 21.9 | — |
| 1925-30 | 7.6 | 10.9 | 7.7 | 19.8 | 7.8 |
| 1934-37 | 7.0 | 5.0 | 11.8 | 21.9 | 14.2 |

భారత దేశం లోని నిల్వలు

84. మన దేశంలో ప్రస్తుతమున్న జీవన ప్రమాణాం చాల తక్కువగావుండుటచేతనూ, ఇంతకన్నా ఎక్కువ సిస్తులు (అవసర మైనప్పటికీ) మేము వెయ్యవలచు కోక పోవుట చేతనూ 6 0/0 కన్న ఎక్కువ సగటున ఎవరూ నిల్వ వుంచుకోరని యే మేము భావిస్తున్నాం. ఈ లెక్క ప్రకారం 15సం॥ లోను ప్రజల యొక్క నిల్వల మొత్తం 4,000కోట్లరూపాయలౌతుంది.

నోట్ల చలామణి పెంపుదల

85. మేము నిల్వలనుగూర్చి అంచనా వేసి నప్పుడు చాల తక్కువ అంకె నిచ్చినాము. మేము అనుకున్నదాని కన్నా ఇంక ఎక్కువ మొత్తము ప్రజల నిల్వల రూపేణా వుండవచ్చును. ఇది జరక్కపో యినట్లయితే 3,400 కోట్ల రూపాయలడబ్బును రిజర్వు బ్యాంకు సెక్యూరిటీలను, ఆధారం చేసుకొని క్రొత్తగా సృష్టించవలసి వస్తుంది. ఈ పని జరగాలంటే ప్రజలకు ప్రభుత్వ సామర్థ్యమంనూ, సద్భావమంనూ పరిపూర్ణ విశ్వాస ముండాలి. జాతియొక్క వుత్పత్తిని పెంచడానికి ఈ డబ్బు ఉపయోగపడుతుంది గనుకను, కాలక్రమేణా దానంతటకదే అంతరించిపోతుంది కనుకనూ ఇలా క్రొత్తడబ్బును సృష్టించ డంలో ఏమీ అశాస్త్రీయమైన పంథాను మేము తొక్కడం లేదు. ప్లాను ప్రారంభంలోకన్న చివరికి వస్తువుల ధరలు తప్పకుండా తగ్గుతవి. ఈ ప్లాను అమలుపెట్టబడే కాలంలో ఎక్కువ భాగంలో ఈ సృష్టింపబడిన డబ్బుమూలాన దొరికే వస్తువులకు ప్రజల కొనుగోలు శక్తికీ మధ్య ఒక్క పెద్ద అఘాతం

పెద్దపెట్టున. ఈ ఆశయాన్ని నెరవేర్చడానికి వస్తువుల ధరలను పరిమితిలో ఉంచటం ఈ ప్లానుకు అమలు జరిపే అధికారులకు ముఖ్యసమస్యగా వుంటుంది. ఈ సమయంలో వివిధ వర్గాలకు మధ్య ఈ భారాన్ని పంచవలసిన పంపకం సరిగా జరగాలి. కనుక ఆర్థిక జీవనంయొక్క ప్రతి అంశమూ ప్రభుత్వం యొక్క హస్తగతమై యుండాలి. అంతులేనట్టి వ్యక్తి స్వాతంత్ర్యమ్ము నూతన ఆర్థిక ప్రాతిపదిక ప్రాముఖ్యమున్నంత వరకు తాత్కాలికంగా దెబ్బతినవచ్చును.

20. ప్లానుకు కావలసిన పెట్టుబడి సమకూర్చే మార్గాలు ద్రవ్యాగమాలు ఈ దిగువున వివరింపబడినవి.

| | |
|---|---|
| బాహ్య ద్రవ్యం | రూపాయలు కోట్లలో |
| దాచబడిన ద్రవ్యం:- | 300 |
| స్టెర్లింగు నిల్వలు | 1,000 |
| పెరకపు పన్ను | 600 |
| విదేశాలనుండి అప్పు | 700 |
| | 2,600 |
| ఆంతరంగిక ద్రవ్యం:- | |
| నిల్వలు | 4,000 |
| సృష్టింపబడిన డబ్బు | 3,400 |
| | 7,400 |
| | 10,000 |

87. ఈ అధ్యాయంలో పేర్కొన్న ప్లానుకు కావలసిన డబ్బు ఏయే మార్గముల ద్వారా వస్తుందో అనే విషయం సూచించాం. పన్నుల ద్వారానా లేక ప్రభుత్వ ఋణం డబ్బు సమకూర్చే పద్ధతి ద్వారానా, లేక ఏకపక్షంగా ఇచ్చే వ్యక్తుల పెట్టుబడి ద్వారా ఈ డబ్బు మనం సమకూర్చాలా అనే విషయము ఈ ప్లాను అమలు పెట్టబడే నాటి పరిస్థితిని బట్టి నిర్ణయించుకోవాలి. యుద్ధానంతరం డబ్బు మార్కెట్టు స్థితిగతులు, భవిష్యత్తులో ప్రభుత్వానికి దేశ ఆర్థిక జీవనానికి వున్న సంబంధము, ఇవి చాలవరకు ఆధారపడి వుంటుంది.

88. ఒక నిర్ణీతమగు ఆర్థిక నిర్మాణంతో వస్తువులు వుద్యోగాలను గురించి మాత్రమే మనం ప్రధానంగా ఆలోచించాలి. డబ్బనేది ఆర్థిక నిర్మాణం డబ్బు అనేది ఒక అనుచరుడుమాత్రమే యొక్క అవసరములను తీర్చునదిగా వుండవలెను. దేశములో వున్న నైసర్గిక సంపదనూ మానవశక్తినీ జోడీకరించుటకు మాత్రమే డబ్బు ఉపయోగపడాలి. అంతకన్నా దానికి వేరే వుపయోగం లేదు.

---

V

## అభివృద్ధి దశలు

89. ఈ ప్లాను ఏయే దశల ద్వారా పరిపూర్తి చెందాలి అనే విషయం నిర్ణయించేటప్పుడు ఈ క్రింది విషయాలను

దశలనిర్ణయం

దృష్టిలో వుంచుకోవాలి. (1) నైసర్గిక సంపదలూ, కార్మికులూ యంత్రములు, నిర్వాహకులు, ఎంతవరకు లభ్యమయ్యేది (2) ప్లాను జయప్రదంకావాలంటే ముందుపని అమలులో పెట్టాలి (3) దేశము యొక్క ఆర్థికసారమును మితిమీరి పిండకుండావుండటం.

నైసర్గిక సంపదలు

90. భూసారము నీటివనరు, భూగర్భ సంపదలను గూర్చి సమగ్రమైన సంశోధన చెయ్యాలి. వీటిని గూర్చి ఇప్పుడున్న భోగట్టా చాల అసంపూర్తిగా వున్నది. ఈ ప్లానులో సూచించబడిన వస్తువులు ఈ దేశములోనే దొరుకవచ్చు. కార్మికులు, పెట్టుబడి, నిర్వాహకులు ప్రారంభంలో అంతగా మనకు లభ్యంకాకపోవచ్చు. ఈ దేశంలో కావలసినంతమంది కార్మికులున్నారు గాని వారికి ప్రవీణత లేదు. ప్రవీణతగలిగిన కార్మికులు, శిక్షణపొందిన సాంకేతిక శాస్త్రజ్ఞులు కావాలి. రష్యా, పోలెండు, దేశాలలోవలె వీళ్ళని తయారుచేసే కార్యక్రమం అమలులో పెట్టినతరువాత ఎక్కువమంది లభ్యమవ్వవచ్చు. ఇది జరిగే వరకు వారిని విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసి వుంటుంది. అందువలన మొదట్లో తక్కువ మంది ప్రవీణులకు కార్మికులవల్ల అయ్యే పనులుమాత్రమే మనం ప్రారంభించాలి. మన దేశము ముఖ్యంగా కార్మికులకొరకు వున్న యంత్రములకొరకే ఇతర దేశములమీద చాలా కాలంవరకు ఆధారపడాలి. మనకు విదేశములలోనున్న ఆధారమును బట్టే అది మనకు లభ్యమౌతుంది. కొద్ది కాలంలోనే మనం

సమస్థలను నిర్వాహకులను మన దేశంలోనే తయారుచేయు వచ్చును. పీరు ఆధునిక వ్యాపార సంస్థాపనలకు అత్యవసరం.

91. యంత్రములను, రసాయనములను తయారుచేయుట ఆదిగాగల ప్రాతిపదిక పరిశ్రమలవంటివి మనం ప్రత్యేకంగాదృష్టి ప్రసారించాలి. ఈ పరిశ్రమల అభివృద్ధి మీదనే దేశముయొక్క సమగ్ర ఆర్థిక జీవనాభివృద్ధి ఆధారపడియున్నది. ఈపరిశ్రమలు అభివృద్ధిపొందేవరకు మనం ఇతరదేశముల దయకుపాత్రులమైయుండవలసిందే. ఇలాఆధారపడవలసిన కాలపరిమితి తగ్గించాలంటే ప్రాతిపదిక పరిశ్రమలనే ముందుగా ప్రారంభించి శీఘ్రంగా అభివృద్ధి చెయ్యాలి.

ప్రాతిపదిక పరిశ్రమలకే ముందు స్థానమివ్వాలి

92. కష్టపడే ఈప్లానును మనం అములులోపెట్టలేం. రష్యావారినుండి కొన్నిగుణపాఠాలు మనం నేర్చుకొని అమితోత్సాహంతో ప్లానునడిపే వారి తప్పులను మనం కొన్నిటిని సవరించుకో వచ్చును. రష్యా ప్రణాళికయందు ప్రజాసామాన్యానికి బాధకలిగించిన రెండుఅంశములున్నవి. (1) భారీపరిశ్రమలకు వారు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి వాడుక వస్తువుల పరిశ్రమలను నిర్లక్ష్యంచేసారు. (2) అనేక సంవత్సరములు పట్టినటువంటి పెద్ద పరిశ్రామాగారాలను వారు నిర్మించారు. ప్రాతిపదిక పరిశ్రమల యెడల ప్రత్యేకదృష్టి వుంచటం మన దేశంలో అవసరమే. కాని మన ప్రధాన అవసరాలను తీర్చేవాడుక వస్తువుల పరిశ్రమలను కూడా అదే సమయంలో అభివృద్ధి చెయ్యాలి. మన ఆర్థిక సౌష్టవానికి అవసరమైన వాటికన్న

కొనుగోలుదారుల అవసరాలు

[illegible] ... దములను మనం [illegible]. అందు [illegible] అవి [illegible] వస్తవి. వాటిని అన్ని [illegible] మనం [illegible] కవచ్చు.

93. సైన్యానికి సేవా స్ఫూర్తిలో శిక్షణ ఇస్తూ ప్రజల ద్వారా అమలులో పెట్టబడాలి, అనే విషయం ముందు పేరాలో చర్చించాం. ప్రణాళిక కార్యక్రమం కొన్ని లోట్లతో కూడి వుంటుంది. ఇది నిజమే. "మొదట్లో అవక తవక ప్లానులే అమలులోనికి వస్తాయి. కొంతకాలం పోయినతర్వాత వాటికి సుస్థిరత్వ మొస్తుంది. సమస్యల క్లిష్టత తగ్గుతుంది."

ప్రణాళిక [illegible] అమలు

94. మేముసూచించిన ఈప్లానుమూడుపంచవర్షప్రణాళికలుగా అమలులోనికిరావాలి. ఒక్కొక్కదానికి పెట్టవలసినఖర్చును ఈదిగువ సూచిస్తున్నాం.

మూడుపంచవర్ష ప్రణాళికలు

| [illegible] | మొదటిప్లాను | రెండవప్లాను | మూడవప్లాను | మొత్తం |
|---|---|---|---|---|
| పరిశ్రమలు | (790) | (1,530) | (2,160) | (4,480) |
| ప్రాథమిక పరిశ్రమలు | 480 | 1,200 | 1,8[illegible]0 | 3,480 |
| వాడుక వస్తువుల పరిశ్రమలు | 310 | 330 | 360 | 1,000 |
| వ్యవసాయము | 200 | 400 | 640 | 1,240 |
| రహదారీలు | 110 | 320 | 510 | 940 |
| విద్య | 40 | 80 | 370 | 490 |
| ఆరోగ్యము | 40 | 80 | 330 | 450 |
| గృహ నిర్మాణం | 190 | 420 | 1,590 | 2,200 |
| కలగాపులగం | 30 | 70 | [illegible] | 200 |
| మొత్తం | 1,400 | 2,900 | 5,700 | 10,000 |

95. ఆరంభ దశలో భౌతిక సంపదలు, మనుష్యులు తక్కువగా వుంటారు గనుక ఖర్చుకూడా తక్కువగానే చెయ్యాలి. ఈ ప్లాను అభివృద్ధి అయినకొద్దీ భౌతిక సంపదలూ, మనుష్యులూ ఎక్కువౌతారు అభివృద్ధికూడా శీఘ్రతరంగా జరుగుతుంది. మొదటి పంచవర్ష ప్రణాళికకు కావలసిన అవసరాలను సంపాయించుటకు తగిన తయారీలో వుండాలి. కాని రెండు, మూడు ప్లానులను అమలులో పెట్టేప్పుడు అన్నివిషయాలూ పూర్తిగా తెలుసుకుని పూర్తి తయారీలో వుంటాం. మొదటి ప్లానును మనము శూన్యమనసులో ప్రారంభించినప్పటికీ అది రెండవ ప్లానుకు పునాదిగా వుంటుంది. రెండవప్లాను మూడవప్లానుకు పునాదిగా వుంటుంది. ఇది దృష్టిలో పెట్టుకునే ఈ మూడు ప్లానులకూ ఎంతెంత ఖర్చు పెట్టాలి అనే విషయం నిర్ణయించాం. సంగ్రహంగా చెప్పాలంటే మనం పెట్టే ఖర్చు క్షేత్రగణితాభివృద్ధిని పోలివుంటుంది

ప్లాను వివరణ

96. మేము లోగడ సూచించినట్లుగా ఈ ప్లాను యొక్క అన్నిదశలూ అమలులోనికి రావాలని మా అభిప్రాయం. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ప్రాతిపదిక పరిశ్రమలతో పాటు వాడుకునే వస్తువుల పరిశ్రమాభివృద్ధిని కూడా తగినంతగా మేము సూచించాం. ఈ పెట్టుబడిలో చాలభాగం యంత్రపరికరాలను దిగుమతి చేసుకోటానికిగాను విదేశాలలో ఖర్చుపెట్టవలసి వుంటుంది. ఈ సంగతిని గమనిస్తే దాని ప్రాముఖ్యం మీకు బోధపడుతుంది. మనకు అందు

వాడుకసేవానియెడల శ్రద్ధ.

కాలంలో స్వదేశీ వనరుల నుండి వచ్చిన బాహ్యద్రవ్యాన్ని మనం లెక్కపెట్టుకున్నాము. ఈ బాహ్యద్రవ్యం ప్రాతిపదిక పరిశ్రమల స్థాపనకు అవసరమని మూడు స్కీములో వ్యయించుకోవాలి. తక్కువ వారికి చేకూరే వాడుక వస్తువుల పరిశ్రమకు కావలసిన పెట్టుబడిని మన పరిశ్రమలే సంపాయించి పెడతాయి. మనం బాహ్యద్రవ్యంమీద ఆధారపడవలసిన అవసరంకూడా తగ్గుతుంది. వాడుక వస్తూత్పత్తిలో మేమున్న పరిశ్రమలతోపాటు కుటీర పరిశ్రమలకు కూడా స్థానమిచ్చాం. వీటికి కావలసిన పెట్టుబడి ధనం చాల తక్కువ. ఇవికూడా మన జాతీయ జీవనంలో ప్రధానపాత్ర వహిస్తాయి.

97. ప్రాతిపదిక పరిశ్రమల మీద పెట్టే పెట్టుబడికీ, వాడుక వస్తువుల పరిశ్రమలమీద పెట్టే పెట్టుబడికీ మధ్యనున్న
ప్రాతిపదిక పరిశ్రమలు నిష్పత్తి 3.5 ఉండాలి. సోవియట్ రష్యా
వాడుక వస్తువులు నిష్పత్తికన్న ఇదిచాల తక్కువ. దీనినిబట్టి మనం వాడుకవస్తువులకే ఈ ప్లానులో ప్రాధాన్యమిచ్చామని తేలుతోంది.

98. ప్రాతిపదిక పరిశ్రమలకయ్యే మొత్తం ఖర్చు 3,480 కోట్ల రూపాయలని మేము అంచనా వేశాం. దీనిలో

ప్రాతిపదిక పరిశ్రమల అభివృద్ధి

చాలాభాగంవిదేశయంత్రముల దిగుమతికై ఖర్చవుతుంది. మనకు లభ్యమయ్యే బాహ్యద్రవ్యం 2,600కోట్లు మాత్రమే. మొదటి రెండు పంచవర్ష ప్రణాళికల్లో ప్రాతిపదికపరిశ్రమలకై 1,680 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాం. ఇది బాహ్య

ద్రవ్యానికి అందుబాటులోనే వున్నది. ఈ రెండు ప్రణాళికలూ బాగా అమలులో పెట్టబడి బాగా అభివృద్ధి చెందిన తర్వాత మూడవ దశలో అభివృద్ధి చేయవలసిన ప్రాతిపదిక-వాదక వస్తువుల పరిశ్రమలకు కావలసిన పరికరములూ, సామగ్రీ దేశంలోనే లభ్యమవుతాయని మా విశ్వాసం.

99. వ్యవసాయము, రహదారీలు, విద్య, ఆరోగ్యం, గృహనిర్మాణాలలో ప్రతిదశకూ ఎంతఅవసరమో అంత సమదృష్టి వరకు మాత్రమే మేము ప్లాను చేశాం. ప్రతిదశలో ఎంతవార్షిక సంపద దొరుకుతుందా, ఎంతమంది మనుష్యులు లభ్యమవుతారా అనే విషయాన్ని దృష్టియందుంచుకొని మేము వీటి విషయమై తగిన పథకమును నిర్ణయించాం.

యస్. వి. యస్. ప్రెస్, బెజవాడ.

# దేశీ ప్రచురణాలు

| | | | | |
|---|---|---|---|---|
| చరిత్రహీనులు (శరత్ బాబు) 1 భా. | | 2 | 8 | 0 |
| ,, | ... 2 భా. | 2 | 8 | 0 |
| హేమాంగి | ... | 1 | 0 | 0 |
| సరయూ | ... | 1 | 0 | 0 |
| పంతులుగారూ! | ... | 1 | 0 | 0 |
| కాశీనాథ్ | ... | 0 | 8 | 0 |
| దేశద్రోహి (పి. వి. సుబ్బారావు) | | 0 | 12 | 0 |
| భట్టుమూర్తి (గొ. వెం. సుబ్బయ్య) | | 0 | 8 | 0 |
| నవ్వులు-పువ్వులు | ... | 0 | 4 | 0 |

- దేశీ ప్రచురణాలు -

గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారి

## మన జమీందారీలు

దంతవాలాగారి

## గాంధీ వాదము

మసానీగారి

## సామ్యవాదము

జవ్హరలాల్ గారి

## ప్రపంచరంగం